జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | శుక్రవారం 24 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 166 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయనం విశేషం: జాతీయ డ్రైల్ ఇంజనీర్ల దినోత్సవం సూర్యోదయం: 5:37 । సూర్యాస్తమయం: 6:30 చంద్రోదయం: 2:24 । చంద్రాస్తమయం: 1:49 తిథి: శుద్ధ దశమి ఉ. 9:56 వరకు, తదుపరి ఏకాదశి నక్షత్రం: అనురాధ పూర్తి రోజు యోగం: శుక్లం రా. 10:30 వరకు, తదుపరి బ్రహ్మం కరణం: గరజి ఉ. 9:56 వరకు, తదుపరి వణిజ రా. 10:49 వరకు, తదుపరి భద్ర

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

# బోసిపోయిన వరద కాలువ

**ఏడేండ్ల తర్వాత ఎండుముఖం.. సర్కారు నిర్లక్ష్య ధోరణి ఫలితం**

**ఎస్సారెస్పీ నుంచి నీళ్లు వదలరు.. రివర్స్ పంపింగ్ ద్వారా ఎత్తిపోయరు**

**మండిపడుతున్న రైతాంగం.. పోరాటానికి సిద్ధమవుతున్న కర్షకులు**



**మోర్తాడ్**

వరద కాలువ బోసిపోతున్నది. వర ప్రదాయిని వట్టిపోతున్నది. ఏడేండ్ల తర్వాత జల కళ లేక ఎండిపోయి కనిపిస్తున్నది. రైతులెవరూ ఊహించలేదు ఏడాదంతా నిండుకుండలా ఉండే వరదకాలువ నీటి రాక కోసం ఎదురుచూస్తున్నదని. ఉమ్మడి రాష్ట్రంలో నిర్జీవంగా మారిన వరద కాలువను బీఆర్ఎస్ పాలనలో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకంతో జీవధారగా మార్చారు. ఏడాదంతా నిండుకుండలా తొణికిసలాడే ఈ కాలువకు ప్రస్తుత ప్రభుత్వం నీటిని ఎత్తిపోస్తే ఎక్కడ కేసీఆర్‌కు పేరువస్తుందోనని పట్టించుకోని కారణంగా వరదకాలువ వట్టిపోతున్నది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఈ కెనాల్‌కు జీవం పోయడంతో 122 కిలో మీటర్ల వరద కాలువ పరిధిలో రైతులకు వ్యవసాయం పండుగలా మారింది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో ఇప్పుడది జల కళ కోల్పోయింది. ఈ నేపథ్యంలో సాగునీటి కోసం రైతులు ఆందోళన చెందుతున్నారు. పునరుజ్జీవ పథకంలో భాగంగా కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోసి ఎల్లంపల్లి బరాజ్ మీదుగా వరదకాలువకు నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేస్తున్నారు.

**వరప్రదాయిని..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బాల్కొండ నియోజకవర్గ రైతుల పరిస్థితి తలాపున పారుతుంది గోదారి.. మన సేను సెలుక ఎడారి అనే పరిస్థితులు ఉండేవి. నియోజకవర్గంలోనే శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్, పెద్దవాగు, గోదావరి నదుల ప్రవాహం ఉన్నా సాగు, తాగునీటికి నానా ఇబ్బందులు ఉండేవి. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సాగు, తాగునీటి కష్టాలు దూరం చేసింది. పునరుజ్జీవ పథకం ద్వారా వరదకాలువకు జీవం పోయడం, దానికి తూములు ఏర్పాటు చేసి చెరువులు నింపుకునేలా చేయడంతో భూగర్భ జలాలు పెరగడం ద్వారా సాగునీటి కష్టాలు లేకుండా పోయాయి. అయితే, రేవంత్ సర్కారు రివర్స్ పంపింగ్ ద్వారా వరద కాలువలోకి నీటిని ఎత్తిపోసేందుకు సుముఖత చూపడం లేదు. దీంతో కర్షకులకు మళ్లీ సాగునీటి కష్టాలు మొదలయ్యాయి. ఒకవైపు ఎల్‌నినో ప్రభావం, మరోవైపు సర్కారు నిర్లక్ష్యం వెరసి రైతులు మొగులుకు ముఖం పెట్టడం తప్ప చేసేదేమి లేదన్నట్లుగా పరిస్థితి నెలకొంది. బాల్కొండ, ముప్కాల్, మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండలాల్లో పంటలసాగు ప్రశ్నార్థకంగా మారింది.

**ఏడేండ్ల తర్వాత ఎండుముఖం..**

2019 వరకు వరదకాలువలో నీళ్లు సరిగా ఉండేవి కాదు. నీటిని నిలువ ఉంచుకునేందుకు ఆయా గ్రామాల రైతులు తమ గ్రామ పరిధిలో ఉన్న వరదకాలువలో కట్టలు నిర్మించుకునే పరిస్థితి ఉండేది. ఇలా చేయడంతో కింది గ్రామాలకు నీరు రావడం లేదని పల్లెల మధ్య వివాదాలు కూడా జరిగేవి. అటువంటి పరిస్థితి నుంచి ఎల్లప్పుడు నిండుకుండలా ఉండేలా కేసీఆర్ పునరుజ్జీవ పథకం తీసుకొచ్చారు. ఈ పథకంతో జీవ నదిగా మార్చిన తొలిరోజు ఇప్పటి వరకు వరదకాలువ నిండుకుండలా ఉండేది. కానీ కాంగ్రెస్ పాలకుల చోద్యం వల్ల ఏడు సంవత్సరాల తర్వాత వరదకాలువ నీళ్లు లేక వెలవెలబోతున్నది. శ్రీరాంసాగర్ నుంచి మిగులు జలాలను పంపేందుకు వరదకాలువ నిర్మాణం జరిగింది. అయితే, ఈ కాలువ నిర్మాణంలో ఉమ్మడి పాలకుల నిర్లక్ష్యం వల్ల తీవ్రజాప్యం జరిగింది. 1991లో పనులు చేపడితే, 2010లో ప్రారంభానికి నోచుకున్నదంటే అప్పటి పాలకులు తెలంగాణ ప్రాజెక్టులపై చూపిన వివక్షకు సజీవసాక్ష్యంగా చెప్పవచ్చు.

## ఇస్రోజీవాడి -కామారెడ్డి ప్రధాన రహదారికి తాత్కాలిక మరమ్మతులు

**టేకిరి వల్ల చేను వద్ద గుంతలకు గ్రామ పాలకవర్గం సభ్యులు సహకారం**

**ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు.. చేపట్టిన సర్పంచ్, పాలకవర్గం**



**కామారెడ్డి ప్రతినిధి, జూలై 23 ప్రజా జ్యోతి**

ఇస్రోజీవాడి గ్రామ ప్రజల ప్రయాణానికి ఎంతో ముఖ్యమైన ఇస్రోజీవాడి నుంచి కామారెడ్డి వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలకు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు. తంకరి వాల చేను సమీపంలో గత కొంతకాలంగా రహదారి దెబ్బతిని గుంతలు ఏర్పడటంతో వాహనదారులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ మరియు - మిగతా 2లో

## లింగయ్యపల్లిలో దోమల నివారణకు విస్తృత ఫాగింగ్ కార్యక్రమం

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా గ్రామ పంచాయతీ చర్యలు

వర్షాకాల వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టిన పాలకవర్గం



## కామారెడ్డిలో అత్యాధునిక దంత వైద్యానికి నాంది

**అత్యాధునిక సౌకర్యాలతో 'వీ నో డెంటల్ క్లినిక్' ప్రారంభం**

**ఇన్‌ట్రా ఓరల్ స్కానర్‌తో ఖచ్చితమైన నిర్ధారణ**

**నగర స్థాయి దంత వైద్య సేవలు ఇక కామారెడ్డిలోనే**

**కామారెడ్డి, ప్రతినిధి జూలై 23 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి జిల్లా ప్రజలకు అత్యాధునిక దంత వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో జిల్లా కేంద్రంలోని గోదాం రోడ్డులో, స్పర్శ స్కిన్ హాస్పిటల్ ఎదురుగా అత్యాధునిక సాంకేతిక పరికరాలు, అంతర్జాతీయ ప్రమాణాల వైద్య సౌకర్యాలతో 'వీ నో డెంటల్ క్లినిక్' ఘనంగా ప్రారంభమైంది. ఇప్పటివరకు మెరుగైన దంత చికిత్స కోసం హైదరాబాద్ వంటి మహానగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, అదే స్థాయి వైద్య సేవలను కామారెడ్డి ప్రజలకు అందించేందుకు ఈ క్లినిక్ సిద్ధమైంది. ఈ క్లినిక్‌లో ప్రముఖ దంత వైద్య నిపుణుడు డా. ప్రణీత్ రామ్ సేవలందించనున్నారు. హైదరాబాద్, సిద్ధిపేట జిల్లాల్లో పలు ప్రముఖ ఆసుపత్రుల్లో దంత వైద్య నిపుణుడిగా పనిచేసి విశేష అనుభవాన్ని సంపాదించిన ఆయన, వేలాది మంది రోగులకు విజయవంతంగా చికిత్స అందించారు. ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానం, తాజా చికిత్సా విధానాలపై ప్రత్యేక నైపుణ్యం కలిగిన ఆయన, కామారెడ్డి ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన, సురక్షితమైన దంత వైద్య సేవలను అందించాలనే సంకల్పంతో ఈ క్లినిక్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. క్లినిక్‌లో ఏర్పాటు చేసిన ఇన్‌ట్రా ఓరల్ స్కానర్ (ఇంట్రా ఓరల్ స్కానర్ ) ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ అత్యాధునిక - మిగతా 2లో



# తీర్మానపల్లిలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన చింతల కిషన్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూలై. 23** ఇందల్వాయి మండల కేంద్రంలోని తీర్మానపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు వడియారం అనురాధ, షహీన్ బేగం వారికి మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ చింతల కిషన్, ఎమ్మార్వో బాలయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బండారి బాలకృష్ణ, బొక్క గంగాధర్, జగన్, కిషన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం





**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జూలై 23 నిజామాబాద్ జిల్లా** భీంగల్ పట్టణ కేంద్రంలో పట్టణ అధ్యక్షులు కనికరం మధు ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.ఈ విషయం పైన అధ్యక్షులు మధు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, తృణమల్ కాంగ్రెస్ పార్టీ ,ఆప్ పార్టీ అనే దేశ ద్రోహ పార్టీలు కలిసి ఢిల్లీలోని అన్ని వీధుల్లో అల్లర్లు సృష్టించాలని భావించి రెండు రోజుల క్రితం సీజెపి అని దేశద్రోహ పార్టీ పార్టీతో కలిసి నీట్ ఎగ్జామ్ పేపర్ లీక్ జరిపారని బీజేపీ పై బురద చల్లాలని భావించి విద్యార్థులను కాకుండా రోహింగ్యాలను దేశద్రోహులను గుమి గూర్చి ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర విద్యార్థుల దీక్ష అని దొంగ నాటకమాడి భారతీయ జనతా పార్టీ పైన నరేంద్ర మోడీ పైన బురద చల్లి భారతదేశ ఖ్యాతిని ప్రపంచం లో చిన్నగా చేయాలని ప్రయత్నించడం జరిగింది దాన్ని తిప్పికొడుతూ అక్కడ ఉన్న వాళ్లంతా విద్యార్థులు కాదని దేశద్రోహులే నని గుర్తించి వారికి సరైన బుద్ధి చెప్పడం జరిగింది. దీనికి గాను దేశద్రోహి అయిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ యోగేశ్వర్ నరసయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్ ,దయ ప్రవీన్, పట్టణ ఉపాధ్యక్షులునవీన్, రైతు అధ్యక్షులు నీలం గంగాధర్, తోట గంగాధర్ , మండల ఉపాధ్యక్షులు మహేందర్, సీనియర్ నాయకులు నాగార్జున రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు శెట్టి ప్రేమ్చంద్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు అజయ్, హరి ప్రసాద్, సీనియర్ నాయకులు చిన్ని నరసయ్య, పతాని ప్రవీణ్ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# విధులకు ఆటంకం కలిగించి పోలీసు వాహనంపై దాడి చేసిన పదిమంది అరెస్ట్





**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి )జూలై 23:** ఇందల్వాయి మండల కేంద్రంలోని తిరుమలయ్య తాండ గ్రామపంచాయతీ పరిధిలో కుటుంబ కలహాల నేపథ్యంలో రెండు వర్గాల మధ్య గొడవ చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు, ఇరు వర్గాలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో తిరుమలయ్య తాండకు చెందిన కొందరు వ్యక్తులు పోలీసుల విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా, పోలీసు వాహనంపై దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మొత్తం పదిమందిని అరెస్టు చేసినట్లు ఇందల్వాయి ఎస్సై బి. సుమలత వెల్లడించారు. నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఆమె తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పోలీసులు హెచ్చరించారు.

# లక్ష్మణ్ పై బి ఆర్ ఎస్ ఫైర్ కథలు వద్దు నిజం ముద్దు



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జూలై 22:** భీంగల్ పట్టణంలోని ఎల్జే ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ విలేకరుల సమావేశం రాజకీయ వేడిని రాజేసింది. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్ను లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో జరిగినట్లు చెబుతున్న భూ ఆక్రమణలు, తప్పుడు బిల్లులు, ఇతర అవకతవకలకు సంబంధించిన పూర్తి ఆధారాలను త్వరలో ప్రజల ముందుకు తీసుకువస్తామని ప్రకటించారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గున్నాల బాలభగత్, మండల బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు రాము, సీనియర్ నాయకుడు బోదిరే నర్సయ్య, పర్స నవీన్ మాట్లాడుతూ.. "ఆరోపణలు చేయడం సులభం.. వాటిని నిరూపించడం కష్టం. మేము చెప్పే ప్రతి విషయానికి ఆధారాలు ఉంటాయి. ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలకు రోజులు చెల్లిపోయాయి" అని పేర్కొన్నారు.

**"ఏ పార్టీ అధికారంలో ఉంటే అదే లక్ష్మణ్ పార్టీ!"**

మల్లెల లక్ష్మణ్కు స్థిరమైన రాజకీయ సిద్ధాంతం లేదని, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరడం ఆయన రాజకీయ శైలిగా మారిందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కంటే మీడియా సమావేశాలు, సోషల్ మీడియా ప్రచారాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు.

**"హామీలు అమలు చేయండి.. విమర్శలు కాదు"**

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో ఎన్నికల హామీల అమలు, అభివృద్ధి పనుల వేగవంతం, స్థానిక సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. నిరాధార ఆరోపణలతో రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

**వ్యంగ్యాస్త్రాలు.. రాజకీయ వేడి**

ఎన్నికల్లో ఓటమి తర్వాత లక్ష్మణ్ రాజకీయ అసహనానికి గురయ్యారని ఆరోపించిన బీఆర్ఎస్ నాయకులు, "ఏ అంశంపైనా ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారు. అవసరమైతే పార్టీలకు అతీతంగా మంచి ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించేందుకు కూడా సిద్ధంగా ఉన్నాం" అంటూ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలతో సమావేశంలో నవ్వులు పూశాయి.

**"త్వరలో పూర్తి ఆధారాలు"**

ప్రజలు వాస్తవాలను గుర్తించి నాయకుల మాటలను పరిశీలించాలని, తాము చేస్తున్న ఆరోపణలకు సంబంధించిన పూర్తి ఆధారాలను త్వరలో మీడియా ఎదుట ఉంచుతామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంటల సాగుపై అవగాహన కార్యక్రమం.



**రెంజల్, జులై 23(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రం లో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, మాజీ మంత్రి ,బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, ఆదేశాల మేరకు గురువారం రెంజల్ రైతువేదికలో ఏడిఏ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పంట ల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎల్ ని నో ప్రభావం లో భాగంగా రైతులు వాతావరణం దృష్టిలో పెట్టుకొని నీటి సరఫరా క్షీణించడంతో రైతులు ఆరుతడి పంటలలో భాగంగా వారికి బదులు ప్రత్యామ్నాయ పంటలు జొన్నలు, పెసర,కంది మినుములు, కూరగాయల లాంటి సులువు పంటలను ఎంచుకొని అధిక లాభాలను పొందాలని రైతులను సూచించారు. కూరగాయల పంటలు పండించే సుముఖంగా ఉన్న రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా విత్తనాలు, డ్రిప్ప , మల్లింగ్, సబ్సిడీపై అందిస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ శ్రీనివాస్ రావు, ఏవో సిద్ధిరామేశ్వర్, స్థానిక గ్రామ సర్పంచ్ తిరుపతి లలితబుజ్జి,ఉప సర్పంచ్ శీలం మానసరాకేష్ రెడ్డి,కునేపల్లి సర్పంచ్ ఈరవోయిన మల్లేష్ ,రాజు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మొయినోద్దీన్ ,కునేపల్లి ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి ఇంద్రసేన రామ్ దాస్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రసాద్, సాయిలు, వసంత్, కవిత, శ్యామల రైతులు , తదితరులు ఉన్నారు.

# ఇస్రోజీవాడి -కామారెడ్డి ప్రధాన రహదారికి తాత్కాలిక మరమ్మతులు

-మొదటిపేజీ తరువాయి

పాలకవర్గం వెంటనే స్పందించి రహదారి మరమ్మతు పనులు చేపట్టింది. గుంతలలో డస్ట్, కంకర పోసి, సిమెంట్తో పటిష్టంగా సరిచేసి వాహనాల రాకపోకలకు అనుకూలంగా తీర్చిదిద్దారు. తాత్కాలికంగా చేపట్టిన ఈ పనులతో వాహనదారులకు ఎదురవుతున్న ఇబ్బందులు కొంతమేరకు తగ్గనున్నాయి.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ ప్రజలు నిత్యం ఉపయోగించే ప్రధాన రహదారులపై ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రహదారి భద్రత విషయంలో గ్రామ పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు.

# ఇందల్వాయిలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక గ్రామఅధ్యక్షులుగా బైరి రవి.



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ), జూలై 23:** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరిగింది. కమిటీతోపాటు ఇతర పదవులకు నాయకులను నియమించారు. ఉపాధ్యక్షులుగా టి. శ్రీనివాస్, కే. గంగాధర్, శ్రీనివాస్లను నియమించారు. అలాగే పరమేష్, పూజం వీరయ్య, తోట చిన్న రాజన్న, నారాయణ, ప్రసాద్, శివ, గంగాధర్లకు వివిధ ఎస్కే నిస్సార్ బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ గంగమణి, గంగారం, మోత్కూరు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని భైరవి అన్నారు ప్రజల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

# ఏకలవ్య రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలి

**గంగారం తండా సర్పంచ్ సంగీత దిలీప్**



ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి )జూలై 23: ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఏకలవ్య పాఠశాలకు వెళ్లే రహదారి అధ్వాన్నంగా ఉండటంతో విద్యార్థులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గంగారం తండా గ్రామపంచాయతీ సర్పంచ్ సంగీత దిలీప్ తెలిపారు. ఈ సమస్యను గతంలో జాతీయ ఎస్టీ కమిషన్ కమిషనర్ జె. హుస్సేన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆమె చెప్పారు. ఏకలవ్య పాఠశాలకు సరైన రహదారి లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయనకు వివరించగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. దీంతో పాటు రెండు నెలల క్రితం బీబీపూర్ తండా నుంచి మాక్లూర్ తండా మీదుగా ఏకలవ్య వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ మరోసారి వినతిపత్రం సమర్పించామని తెలిపారు. అనంతరం ఈ రహదారి నిర్మాణం కోసం రూ.5 కోట్ల నిధులు మంజూరైనప్పటికీ, ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మంజూరైన నిధులతో వెంటనే రహదారి నిర్మాణ పనులు ప్రారంభించి, ఏకలవ్య పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ప్రజలకు ఇబ్బందులు తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సంగీత దిలీప్ కోరారు.

# తీర్మానపల్లిలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన చింతల కిషన్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూలై. 23** ఇందల్వాయి మండల కేంద్రంలోని తీర్మానపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు వడియారం అనురాధ, షహీన్ బేగం వారికి మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ చింతల కిషన్, ఎమ్మార్వో బాలయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బండారి బాలకృష్ణ, బొక్క గంగాధర్, జగన్, కిషన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మండల సర్పంచ్‌ల ఫోరం కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా అబ్బగోని మహేష్ గౌడ్ ఎన్నిక

గ్రామాభివృద్ధి, సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణకు సమిష్టిగా కృషి చేస్తామని నూతన కమిటీ సంకల్పం



**కామారెడ్డి, ప్రతినిధి జూలై 23 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి, సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం, స్థానిక సంస్థల బలోపేతం, గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కామారెడ్డి మండల సర్పంచ్‌ల ఫోరం కమిటీని ఘనంగా ఎన్నుకున్నారు. మండలంలోని పలువురు సర్పంచ్‌లు పాల్గొన్న సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
సమావేశంలో అధ్యక్షుడిగా అబ్బగోని మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా అడపా శ్యామ్, ఎం. సీతారాం నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల శ్యామ్ కుమార్, కార్యదర్శిగా చిందం మల్లేష్, కోశాధికారిగా రాసమొల్ల రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు హాజరైన సర్పంచ్‌లు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో సర్పంచ్‌ల ఫోరం కీలక పాత్ర పోషించాలని కోరారు. గ్రామాలకు రావాల్సిన నిధులు సకాలంలో విడుదల కావడం, తాగునీటి సమస్యల పరిష్కారం, అంతర్గత రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ నిర్మాణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలపై సమిష్టిగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థలకు రాజ్యాంగం కల్పించిన అధికారాలను పూర్తిస్థాయిలో అమలు చేయించేందుకు, గ్రామ పంచాయతీల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వంతో చర్చలు జరపాలని, గ్రామాల అభివృద్ధికి ఆటంకంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అబ్బగోని మహేష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై ఉంచిన విశ్వాసానికి అన్ని గ్రామాల సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రతి సర్పంచ్‌తో సమన్వయంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. సర్పంచ్‌ల సమస్యలను జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని, గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు, అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు ఫోరం వేదికగా పనిచేస్తామని తెలిపారు. ఉపాధ్యక్షులు అడపా శ్యామ్, ఎం. సీతారాం నాయక్ మాట్లాడుతూ, గ్రామాల సమగ్రాభివృద్ధికి అన్ని గ్రామ పంచాయతీలు ఒకే వేదికపై కలిసి పనిచేయడం ఎంతో అవసరమన్నారు. ప్రజా సమస్యలను వెంటనే గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా పరిష్కారం సాధించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి ఆకుల శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, సర్పంచ్‌ల మధ్య సమన్వయం పెంపొందిస్తూ గ్రామాల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. కార్యదర్శి చిందం మల్లేష్, కోశాధికారి రాసమొల్ల రవి మాట్లాడుతూ ఫోరం బలోపేతానికి, గ్రామ పంచాయతీల అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న సర్పంచ్‌లు మాట్లాడుతూ, నూతన కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాలకు మరింత అభివృద్ధి చేకూరుతుందని, సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం సమిష్టిగా కృషి జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన కమిటీ ఎన్నికతో కామారెడ్డి మండలంలో గ్రామాభివృద్ధికి కొత్త ఊపు లభిస్తుందని వారు పేర్కొన్నారు.

# మండల సర్పంచుల ఫోరం నూతన పదాధికారులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

గ్రామాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలి -- గంప గోవర్ధన్



**కామారెడ్డిప్రతినిధి, జూలై 23 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సర్పంచులు కీలక పదవులకు ఎన్నిక కావడంతో వారు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు, శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా నూతన పదాధికారులు గంప గోవర్ధన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల నిర్వహించిన కామారెడ్డి మండల సర్పంచుల ఫోరం ఎన్నికల్లో అడప శ్యాం ఉపాధ్యక్షుడిగా, ఆకుల శ్యాం కుమార్ ప్రధాన కార్యదర్శిగా, చిందం మల్లేష్ కార్యదర్శిగా, ఎన్నికయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం వారు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌ను కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలే గ్రామాభివృద్ధికి మూలస్తంభాలని పేర్కొన్నారు. సర్పంచుల ఫోరం గ్రామాల అభివృద్ధికి దిశానిర్దేశం చేసే వేదికగా ఎదగాలని, స్థానిక సంస్థల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ రాజకీయాలకు అతీతంగా అన్ని గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలని నూతన పదాధికారులకు సూచించారు. మండలంలోని తిమ్మక్ పల్లి సర్పంచ్ గుర్రాల లక్ష్మి నవీన్ శబ్దిపూర్ సర్పంచ్ రేకుల పల్లి పద్మ హరీష్ గ్రామాల సర్పంచులు పరస్పర సహకారంతో ముందుకు సాగితే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు సకాలంలో చేరేలా సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గ్రామ పంచాయతీల బలోపేతానికి అవసరమైన అంశాలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నూతన పదాధికారులు మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ పథకాల అమలు, స్థానిక సంస్థల బలోపేతం వంటి అంశాలపై నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. సర్పంచుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు నూతన పదాధికారులను ఘనంగా అభినందించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. గ్రామాల అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ముగిసింది.

# ఈత మొక్కలతో పచ్చని భవిష్యత్‌కు శ్రీకారం







గర్గుల్‌లో వనమహోత్సవం సందర్భంగా 2 వేల ఈత మొక్కల నాటకం

పర్యావరణ పరిరక్షణతో పాటు గౌడ కులవృత్తి అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎక్సైజ్ ఎస్ఐ విక్రమ్ కుమార్

**కామారెడ్డి, ప్రతినిధి జూలై 23 ప్రజా జ్యోతి** పర్యావరణ పరిరక్షణతో పాటు సంప్రదాయ వృత్తులకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో ఘనంగా ఈత మొక్కల నాటకం నిర్వహించారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ముకుంద్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఏకంగా 2 వేల ఈత మొక్కలను నాటి పచ్చని భవిష్యత్‌కు శ్రీకారం చుట్టారు. గ్రామ పరిసరాల్లో అనువైన ప్రదేశాలను గుర్తించి ఈత మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. నాటిన ప్రతి మొక్కను జీవించే మొక్కగా తీర్చిదిద్దేందుకు గ్రామ పంచాయతీ, గౌడ సంఘం, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ విక్రమ్ కుమార్ మాట్లాడుతూ, ఈత చెట్లు




కేవలం పర్యావరణ పరిరక్షణకే కాకుండా గౌడ కులస్తుల సంప్రదాయ జీవనోపాధికి ఆధారమని పేర్కొన్నారు. ఈత చెట్ల సంఖ్య పెరిగితే కల్లుగీత వృత్తికి మళ్లీ పూర్వవైభవం వస్తుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందని అన్నారు. పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమం కేవలం మొక్కలు నాటడానికే పరిమితం కాదని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం, ప్రకృతి సంపదను అందించడమే దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో వేలాది ఈత, ఖర్జూర మొక్కలను నాటే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గ్రామ సర్పంచ్ దివ్య రవితేజ గౌడ్ మాట్లాడుతూ, గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి హరిత కార్యక్రమానికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. నాటిన ప్రతి మొక్కను కుటుంబ సభ్యుడిలా సంరక్షించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ, ఈత చెట్లు గౌడ కులస్తుల జీవనాధారమని, ప్రభుత్వం ఈత మొక్కల పెంపకానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో సంప్రదాయ వృత్తిపై ఆసక్తి పెరుగుతుందని, పర్యావరణ పరిరక్షణపై కూడా అవగాహన పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దివ్య రవితేజ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్, గౌడ సంఘం నాయకులు మొగుళ్ల సాయిగౌడ్, పెద్ద రాజాగౌడ్, మొగుళ్ల రామాగౌడ్, ఇతర గౌడ సంఘ సభ్యులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది నరసింహులు, శరత్ చంద్ర, దినేష్ కుమార్ తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమం అనంతరం నాటిన మొక్కలను పరిరక్షించి గ్రామాన్ని ఆదర్శ హరిత గ్రామంగా తీర్చిదిద్దాలని అందరూ ప్రతిజ్ఞ చేశారు.

# కామారెడ్డిలో అత్యాధునిక దంత వైద్యానికి నాంది

-మొదటిపేజీ తరువాయి




డిజిటల్ పరికరం ద్వారా నోటి లోపలి భాగాన్ని 360 డిగ్రీలలో స్కాన్ చేసి, దంతాలు, చిగుళ్లు, దవడ ఎముకలు, నోటి అంతర్గత నిర్మాణాన్ని అత్యంత స్పష్టంగా పరిశీలించవచ్చు. సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే ఈ సాంకేతికత ద్వారా వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి, ఖచ్చితమైన చికిత్స అందించడం సాధ్యమవుతుందని వైద్యులు తెలిపారు. రోగులకు వారి దంత సమస్యలను డిజిటల్ స్క్రీన్‌పై ప్రత్యక్షంగా చూపించి, సమస్య తీవ్రత, చికిత్స విధానం, చికిత్స అనంతరం వచ్చే ఫలితాలపై పూర్తి అవగాహన కల్పించనున్నట్లు డా. ప్రణీత్ రామ్ తెలిపారు. ఈ సాంకేతికతతో చికిత్సలో ఖచ్చితత్వం పెరగడంతో పాటు సమయం ఆదా అవుతుందని, రోగులు నొప్పి లేకుండా మెరుగైన చికిత్స పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ క్లినిక్‌లో రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్ (ఆర్ సి టి), దంతాల శుభ్రపరచడం (స్కేలింగ్), పళ్లు తొలగించడం, కృత్రిమ పళ్లు అమర్చడం, క్యాప్స్, బ్రిడ్జ్‌లు, డెంటల్ ఇంప్లాంట్స్, కాస్మెటిక్ డెంటిస్ట్రీ, పిల్లల దంత వైద్యం, చిగుళ్ల వ్యాధుల చికిత్స, దంతాల తెల్లదనం (టీత్ వైటెనింగ్), బ్రేసెస్ చికిత్స, పూర్తి నోటి పునరుద్ధరణ (ఫుల్ మౌత్ రిహాబిలిటేషన్) వంటి అన్ని రకాల ఆధునిక దంత వైద్య సేవలు అందుబాటులో ఉండనున్నాయి. ప్రతి రోగి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక చికిత్స అందించే విధంగా క్లినిక్‌లో ఏర్పాట్లు చేశారు.
అత్యాధునిక పరిశుభ్రత ప్రమాణాలు, స్టెరిలైజేషన్ విధానాలు, డిజిటల్ డయాగ్నస్టిక్ పరికరాలతో క్లినిక్‌ను తీర్చిదిద్దినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి రోగికి సురక్షితమైన, నాణ్యమైన, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని పేర్కొన్నారు. క్లినిక్ ప్రారంభోత్సవానికి హాజరైన పలువురు ప్రముఖ వైద్యులు, ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, వ్యాపారవేత్తలు, స్థానిక ప్రముఖులు డా. ప్రణీత్ రామ్‌ను అభినందించారు. కామారెడ్డి జిల్లాలోనే ఇలాంటి ఆధునిక దంత వైద్య కేంద్రం ఏర్పాటు కావడం అభినందనీయమని కొనియాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. ఇప్పటివరకు చిన్న చిన్న దంత సమస్యలకే హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి అధిక ఖర్చు, సమయాన్ని వెచ్చించాల్సి వచ్చేదని, ఇకపై అదే స్థాయి చికిత్సను కామారెడ్డిలోనే పొందే అవకాశం కలగడం జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ క్లినిక్ ద్వారా ఆధునిక దంత వైద్య సేవలు మరింత మందికి చేరువ కావడంతో పాటు ప్రజల్లో నోటి ఆరోగ్యంపై అవగాహన కూడా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా డా. ప్రణీత్ రామ్ మాట్లాడుతూ, "రోగి ఆరోగ్యం మా మొదటి ప్రాధాన్యం. అత్యాధునిక సాంకేతికతతో, నాణ్యమైన చికిత్సను సరసమైన ఖర్చుతో అందించడం మా లక్ష్యం. కామారెడ్డి జిల్లాలోని ప్రతి కుటుంబానికి విశ్వసనీయమైన దంత వైద్య సేవలను అందించేందుకు 'వీ నో డెంటల్ క్లినిక్' ఎల్లప్పుడూ కృషి చేస్తుంది" అని తెలిపారు.
క్లినిక్ ప్రారంభోత్సవానికి వైద్యులు, ఆహ్వానితులు, స్థానిక ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన క్లినిక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. కామారెడ్డి జిల్లా దంత వైద్య రంగంలో 'వీ నో డెంటల్ క్లినిక్' కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

బిడిఎస్ఎఫ్ జిల్లా నాయకుడు గైని శ్రీకాంత్

ఎన్‌టీఏను రద్దు చేసి పరీక్షల నిర్వహణలో పారదర్శకత తీసుకురావాలని డిమాండ్

**కామారెడ్డి, ప్రతినిధి జూలై 23 (ప్రజా జ్యోతి)** జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలు, పేపర్ లీకేజీలు, పరీక్షల నిర్వహణలో వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని బిడిఎస్ఎఫ్ (భారత్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్) జిల్లా నాయకుడు గైని శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న నీట్ సహా జాతీయ ప్రవేశ పరీక్షల నిర్వహణలో తీవ్ర లోపాలు చోటుచేసుకున్నాయని, పేపర్ లీకేజీలు, అక్రమాలు, అవ్యవస్థ కారణంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై బిడిఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఈ నెల 24వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చిందని తెలిపారు. బంద్‌ను విజయవంతం చేయడానికి విద్యార్థులు, యువజన సంఘాలు, విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రజాసంఘాలు, ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల ఆందోళనలను అణిచివేయడానికి పోలీసులు చేపట్టిన లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని గైని శ్రీకాంత్ పేర్కొన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అణచివేయకుండా, వారి సమస్యలను పరిష్కరించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. జాతీయ పరీక్షల నిర్వహణ బాధ్యతలు చేపడుతున్న లినేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)లిపై దేశవ్యాప్తంగా విశ్వాసం దెబ్బతిందని, అందువల్ల ఎన్‌టీఏను వెంటనే రద్దు చేసి, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన కొత్త పరీక్షల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, దేశ విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం ఈ నెల 24న నిర్వహించే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజలు పూర్తి మద్దతు తెలపాలని గైని శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిడిఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించాలి

## బ్రాహ్మణపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమాచార హక్కు చట్టం--2005పై అవగాహన కార్యక్రమం





**కామారెడ్డి ప్రతినిధి జూలై 24 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా దేశంలో అమలులో ఉన్న వివిధ చట్టాలపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్, హైకోర్టు న్యాయవాది ఎం.ఏ. సలీం అన్నారు. తాడ్వాయి మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం లిసమాచార హక్కు చట్టం--2005 (ఆర్‌టీఐ)లిపై అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైకోర్టు న్యాయవాది ఎం.ఏ. సలీం మాట్లాడుతూ, నేటి సమాజంలో విద్యతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. అనంతరం ఆయన విద్య హక్కు చట్టం (=అస్త్రఫ్ శీ జుఎబఘ్ఙశీఅ־ూఞ్), బాల కార్మిక నిషేధ చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం తదితర ముఖ్యమైన చట్టాల గురించి విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ చట్టాల ప్రధాన ఉద్దేశాలు, విద్యార్థులు మరియు చిన్నారుల హక్కుల పరిరక్షణలో వాటి ప్రాధాన్యతను వివరించి, ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా న్యాయ సలహాదారు, హైకోర్టు న్యాయవాది ఎం. లోకాలాల్ రాథోడ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం--2005 యొక్క ముఖ్య ఉద్దేశాలు, ప్రజలకు కల్పించిన హక్కులు, ప్రభుత్వ కార్యాలయాల నుంచి సమాచారాన్ని ఎలా పొందవచ్చు, ప్రజాపాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడంలో ఆర్‌టీఐ చట్టం పోషిస్తున్న కీలక పాత్ర గురించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. ఈ చట్టాన్ని సక్రమంగా వినియోగించడం ద్వారా అవినీతిని అరికట్టడంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు సమాజంలో చైతన్యవంతులైన పౌరులుగా ఎదగాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ--విద్యార్థులు, సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తాడ్వాయి మండల కార్యదర్శి బట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు చట్టాలకు సంబంధించిన పలు సందేహాలను న్యాయవాదులను అడిగి నివృత్తి చేసుకున్నారు.

# ఇస్రోజీవాడిలో ఉచిత మెగా వైద్య శిబిరం..





ప్రజలకు ఆరోగ్య భరోసా

శ్వాస చెస్ట్ అండ్ జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహణ

ఛెస్ట్ ఫిజీషియన్ డా. సాయి కృష్ణ రావు నేతృత్వంలో వైద్య సేవలు

శ్వాసకోశ వ్యాధులు, సాధారణ ఆరోగ్య సమస్యలకు ఉచిత పరీక్షలు మందుల పంపిణీ

**కామారెడ్డి ప్రతినిధి, జూలై 23 (ప్రజా జ్యోతి):** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో శ్వాస చెస్ట్ అండ్ జనరల్ హాస్పిటల్, కామారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజల నుంచి ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో నిపుణులైన వైద్యులు పాల్గొని వివిధ ఆరోగ్య సమస్యలకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ వైద్య శిబిరానికి ప్రముఖ ఛెస్ట్ ఫిజీషియన్ డా. సాయి కృష్ణ రావు, ఎండీ (పల్మనాలజీ) హాజరై ప్రజలకు వైద్య సేవలు అందించారు. శ్వాసకోశ సంబంధిత వ్యాధులపై ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి, వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

### గ్రామీణ ప్రజలకు నిపుణుల వైద్య సేవలు

ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ప్రస్తుత రోజుల్లో వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, జీవన విధానంలో మార్పులు, వైరల్ ఇన్ఫెక్షన్ల కారణంగా శ్వాస సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. దగ్గు, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీలో నొప్పి, అలర్జీ వంటి లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు. వ్యాధులను ప్రారంభ దశలో గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

### అనేక రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు

ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు పలు రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా:

అస్తమా (ఉబ్బసం) దీర్ఘకాలిక దగ్గు జలుబు, అలర్జీ సమస్యలు

ఛాతీ నొప్పి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు

గురక సమస్యలు

నిద్రలో శ్వాస సంబంధిత సమస్యలు

**టీబీ (క్షయవ్యాధి)**

సీఓపీడీ ఊపిరితిత్తుల సమస్యలు

**వైరల్ జ్వరాలు**

డెంగ్యూ, టైఫాయిడ్ అనుమానిత లక్షణాలు వంటి సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన వైద్య సూచనలు అందించారు. అలాగే బీపీ, షుగర్, థైరాయిడ్ సమస్యలు, తరచూగా వచ్చే జ్వరాలు, నీరసం, బలహీనత, ధూమపానం వల్ల కలిగే ఊపిరితిత్తుల సమస్యలు, వృద్ధాప్య శ్వాసకోశ సమస్యలు వంటి వ్యాధులకు కూడా పరీక్షలు నిర్వహించారు.

### ఉచిత ఓపీ సేవలు.. ఆరోగ్య పరీక్షలు

వైద్య శిబిరంలో భాగంగా ప్రజలకు ఉచిత ఓపీ సేవలు అందించారు. బీపీ, షుగర్, ఆక్సిజన్ స్థాయి పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. అవసరమైన వారికి మందులు అందించడంతో పాటు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స విధానాలపై వైద్యులు వివరించారు. పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు ఈ శిబిరానికి హాజరై తమ ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలు పొందారు. గ్రామస్తులు మాట్లాడుతూ.. తమ గ్రామంలోనే నిపుణులైన వైద్యుల సేవలు అందడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

### సర్పంచ్ చిందం మల్లేష్ అభినందనలు

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, ఉప సర్పంచ్ సిద్ధం స్వామి, వార్డు సభ్యుడు సంతోష్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతో ప్రయోజనకరంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఖరీదైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నిపుణులైన వైద్యులు గ్రామానికి వచ్చి సేవలు అందించడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా ఇలాంటి వైద్య కార్యక్రమాలకు సహకారం అందిస్తామని చెప్పారు.

### వైద్య బృందానికి గ్రామ ప్రజల ప్రశంసలు

ఈ మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడంలో శ్వాస చెస్ట్ అండ్ జనరల్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో డా. సాయి కృష్ణ రావుతో పాటు విశ్వాస హాస్పిటల్ కామారెడ్డి సిబ్బంది చిలివేరి మారుతి, వంశీకృష్ణ, లఖిశెట్టి భాను తేజ, బైరోజు కిరణ్ కుమార్, సామల రాములు, సామల లక్ష్మణ్, అలాగే శ్వాస చెస్ట్ అండ్ జనరల్ హాస్పిటల్ సిబ్బంది నవీన, వసంత, అనిల్ కుమార్, ప్రసాద్, రాజశేఖర్ తదితరులు పాల్గొని సేవలు అందించారు. ఇస్రోజీవాడిలో నిర్వహించిన ఈ ఉచిత మెగా వైద్య శిబిరం గ్రామ ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు, అనేక మందికి వ్యాధులను ముందుగానే గుర్తించే అవకాశాన్ని కల్పించింది. ఆరోగ్య సేవలను గ్రామ స్థాయికి తీసుకువచ్చిన శ్వాస చెస్ట్ అండ్ జనరల్ హాస్పిటల్ యాజమాన్యానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# లింగయ్యపల్లిలో దోమల నివారణకు విస్తృత ఫాగింగ్ కార్యక్రమం

**కామారెడ్డి ప్రతినిధి జూలై 23 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం లింగయ్యపల్లి గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో దోమల నివారణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, మురుగు కాలువల పరిసర ప్రాంతాల్లో దోమల మందు ఫాగింగ్ నిర్వహించారు. వర్షాకాలంలో దోమల సంఖ్య పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా ఈ ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గ్రామ పంచాయతీ పాలకవర్గం తెలిపింది. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజయ్య మాట్లాడుతూ... గ్రామ ప్రజల ఆరోగ్యమే తమ ప్రధాన లక్ష్యమని, దోమల నియంత్రణతో పాటు గ్రామంలో పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు నిరంతరం చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా గ్రామ పంచాయతీ ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజయ్య, ఉప సర్పంచ్ శిరీష భూపతి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై ఆందోళన..

**బీవీఎం రాష్ట్ర అధ్యక్షుడు భూంపల్లి రవితేజ అరెస్ట్**

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, ఫీజు నియంత్రణ చట్టం కోసం పాఠశాల విద్యా కార్యాలయం ఎదుట ధర్నా**

**విద్యను కార్పొరేట్ వ్యాపారంగా మార్చొద్దు: బీవీఎం నాయకుల డిమాండ్**





**కామారెడ్డి ప్రతినిధి: జూలై 23 ప్రజా జ్యోతి** విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న భారతీయ విద్యార్థి మోర్చా (బీవీఎం) రాష్ట్ర అధ్యక్షుడు, ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన విద్యార్థి నాయకుడు భూంపల్లి రవితేజను పోలీసులు అరెస్ట్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ బీవీఎం ఆధ్వర్యంలో పాఠశాల విద్యా కార్యాలయం ఎదుట నిర్వహించిన శాంతియుత ధర్నా సందర్భంగా పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బీవీఎం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, గురుకుల విద్యాసంస్థలకు సొంత భవనాలు నిర్మించాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో ర్యాగింగ్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చుతున్నాయని, దీంతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా పోతుందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో అనేక కార్పొరేట్ కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను చెల్లించాలని కోరారు. ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి అవసరమైన నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మరుగుదొడ్ల సమస్యలను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించాలని, సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని బీవీఎం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీవీఎం రాష్ట్ర అధ్యక్షుడు భూంపల్లి రవితేజ, ఉమ్మడి రాష్ట్ర నాయకులు బట్టు శ్రీధర్, ప్రవీణ్, శ్యామ్, మనోజ్, కిశోర్, మట్టె ప్రసాద్, గోవింద్ నాయక్, అరుణ్, అలెక్స్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మండల సర్పంచుల ఫోరం నూతన కమిటీ ఎన్నిక

గ్రామాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తాం: నూతన కమిటీ సభ్యులు

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచుల ప్రతినిధులు



**కామారెడ్డి, ప్రతినిధి జూలై 23 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండల సర్పంచుల ఫోరం నూతన కమిటీ ఎన్నికలు ఘనంగా నిర్వహించడంతో మండలంలోని గ్రామ పాలనకు మరింత బలం చేకూరిందని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలులో సర్పంచుల పాత్రను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు నూతన కమిటీ పనిచేయనున్నట్లు తెలిపారు. కామారెడ్డి మండల సర్పంచుల ఫోరం ఎన్నికల్లో అధ్యక్షుడిగా అబ్బగోని మహేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా సీతారాం నాయక్, కోశాధికారిగా రాసమొల్ల రవి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు మండలంలోని పలువురు సర్పంచులు, నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు హైదరాబాద్‌కు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచుల ఫోరం నూతన కమిటీ ఏర్పాటు, గ్రామాల అభివృద్ధికి చేపట్టనున్న కార్యక్రమాల గురించి ఆయనకు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి అంశాల్లో ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని కమిటీ సభ్యులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామానికి చేరేలా సర్పంచులు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించడమే తమ ప్రధాన లక్ష్యమని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సర్పంచుల ఫోరం ద్వారా మండలంలోని అన్ని గ్రామాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మండలంలోని కామారెడ్డి మండల అధ్యక్షుడు గూడెం శ్రీనివాస్ రెడ్డి గూడెం సర్పంచ్ యాదగిరి గౌడ్ గర్గుల్ సర్పంచ్ చింతల దివ్య రవితేజ చిన్న మల్లారెడ్డి సర్పంచ్ భీమయ్య ల లక్ష్మి రాజు లింగయ్య పల్లి సర్పంచ్ రాజయ్య నర్సన్న పల్లి సర్పంచ్ రాసమొల్ల రవి క్యాసం పల్లి తండా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ శబ్దిపూర్ తండా సర్పంచ్ సీతారాం నాయక్ సర్పంచ్వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచుల ఫోరం కమిటీకి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## అవినీతి అనకొండే...

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ట్రాన్స్‌కో డీఈ ముత్యం వెంకటరమణపై ఏసీబీ దాడులు నిర్వహించి ఆదాయానికి మించిన ఆస్తులను భారీగా గుర్తించింది. 9 ప్రాంతాల్లో జరిగిన సోదాల్లో కిలోల కొద్దీ బంగారం.. భారీగా డబ్బు, విలువైన ఆస్తులు, కార్లు, కమర్షియల్ భవనాలు, అపార్ట్‌మెంట్లకు సంబంధించిన పత్రాలు బయటపడ్డాయి. గతంలో లంచం కేసులోనూ అరెస్టైన వెంకటరమణను ఈసారి అక్రమాస్తుల కేసులో అరెస్ట్ చేశారు. ఈ సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాల ఆధారంగా ఏసీబీ అధికారులు మరింత లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు.తెలంగాణలో అవినీతి అధికారులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారుల దాడులు కొనసాగుతున్నాయి. దీంతో లంచాలు తీసుకుని అక్రమాస్తులు కూడబెట్టిన అధికారులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ట్రాన్స్‌కో డిప్యూటీ ఇంజనీర్ (డీఈ) ముత్యం వెంకటరమణ.. ఏసీబీ అధికారులకు చిక్కారు. భారీగా అక్రమాస్తులు గుర్తించడంతో.. ఆయనను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని నివాసంతో పాటు ఆయనకు సంబంధించిన మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. దాదాపు 12 గంటల పాటు సాగిన ఈ తనిఖీల్లో భారీ ఎత్తున అక్రమాస్తులు వెలుగులోకి రావడంతో వెంకటరమణను అధికారులు అరెస్ట్ చేశారు.ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ముత్యం వెంకటరమణ ఆదాయానికి మించి రూ.27.65 కోట్ల విలువైన ఆస్తులు కూడబెట్టినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఈ విలువ లెక్కించగా.. బహిరంగ మార్కెట్‌లో ఆస్తుల విలువ రూ. వందల కోట్లలో ఉండే అవకాశముందని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు.ఈ ఏసీబీ అధికారుల సోదాల్లో 2 కిలోలకు పైగా బంగారు ఆభరణాలతోపాటు.. రూ.52 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు.. వజ్రాభరణాలు, విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు, విదేశీ మద్యం సీసాలు సీజ్ చేశారు. కియా, మహీంద్రా, బలెనో కంపెనీలకు చెందిన 3 కార్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## శాన్వి డిఫెన్స్ అకాడమీ సేవలు అభినందనీయం మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ :** విద్యార్థులకు విద్యతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందిస్తూ దేశ సేవ దిశగా తీర్చిదిద్దుతున్న శాన్వి జూనియర్ కళాశాల ఉ డిఫెన్స్ అకాడమీ అభినందనీయమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. “కమ్ టు లెర్న్? గో టు సర్వ్” అనే నినాదంతో యువతను సైన్యం, రక్షణ రంగం, సామాజిక సేవ వైపు ప్రోత్సహించడం గొప్ప విషయమన్నారు. కళాశాల నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మేయర్, విద్యార్థులు కష్టపడి, క్రమశిక్షణతో లక్ష్యాలను సాధించాలని సూచించారు. సామాజిక కార్యకర్త అరెశెట్టి మునిందర్ సేవలను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాటారంలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరసన

**జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం చౌరస్తాలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలపై శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమునూరి ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆయన చేసిన కీలక వ్యాఖ్యలు ఇలా ఉన్నాయి నీట్ (ఔఇఖ) పేపర్ లీక్ కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారినా, కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. బాధ్యత వహించాల్సిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇప్పటివరకు రాజీనామా చేయకపోవడం సిగ్గుచేటని, దీనిపై బీజేపీ నాయకులు మౌనం వహించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.
విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తదితరులు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే, వారిపై దాడులు చేసి అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హత్య అన్నారు.

# హరీష్ ఇంపాక్ట్ ... పాదయాత్రలో తగ్గని క్రేజ్

**మెదక్ :** తెలంగాణ రాజకీయాల్లో ట్రబుల్ షూటర్ గా, గ్రౌండ్ లెవల్ మాస్ లీడర్‌గా చెరగని ముద్ర వేసుకున్న మాజీ మంత్రి హరీష్ రావు వైఖరి ఇప్పుడు గులాబీ శ్రేణుల్లోనే కాకుండా, ప్రత్యర్థి వర్గాల్లోనూ తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. సిద్ధిపేట జిల్లా మండల స్థాయిలో హరీష్ రావు చేపట్టిన 15 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రకు రైతులు, ప్రజల నుంచి ఊహించని స్థాయిలో అపూర్వ స్పందన లభించింది. కాళేశ్వరం పంపులను వెంటనే ప్రారంభించి, గోదావరి జలాలతో రంగనాయక సాగర్‌ను నింపాలని డిమాండ్ చేస్తూ ఆయన నిర్వహించిన ఈ యాత్ర.. కేవలం ఒక మండల స్థాయి నిరసనలా కాకుండా, ఒక రాష్ట్ర స్థాయి ప్రజా ఉద్యమాన్ని తలపించేలా జనసందోహాన్ని ఆకర్షించింది. కేవలం ఒక మండల స్థాయిలోనే హరీష్ పిలుపునకు ఈ స్థాయిలో జనం తరలివస్తే.. ఒకవేళ ఇదే పాదయాత్రను ఆయన నియోజకవర్గ స్థాయికో లేక రాష్ట్ర స్థాయికో విస్తరిస్తే ఉండే మాస్ ఇంపాక్ట్ ఎలా ఉంటుందనే చర్చ పొలిటికల్ సర్కిళ్లలో గట్టిగా నడుస్తోంది. సోషల్ మీడియా బిల్డప్‌లు, పెయిడ్ ప్రచారాల కంటే క్షేత్రస్థాయిలో ప్రజలతో ఉండే లైవ్ కనెక్టివిటీయే నాయకుడి అసలైన బలం అని హరీష్ రావు మరొకసారి నిరూపించారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత చాలామంది కీలక నేతలు వ్యూహాత్మక మౌనం దాల్చినా , సోషల్ మీడియా వేదికలకే పరిమితమైనా.. హరీష్ రావు మాత్రం రోడ్డెక్కి రైతు సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై క్షేత్రస్థాయి పోరాటానికే ప్రాధాన్యత ఇస్తున్నారుఅయితే, హరీష్ రావు ఏం చేసినా సరే ఆయన చుట్టూ రకరకాల రాజకీయ ఊహాగానాలు, అంతర్గత సమీకరణల ప్రచారాలు ముసురుకోవడం పరిపాటిగా మారింది. ప్రజాక్షేత్రంలో ఆయన చురుగ్గా ఉంటూ భారీగా జనాన్ని సమీకరిస్తే.. పార్టీతో సంబంధం లేకుండా సొంత ఇమేజ్, పర్సనల్ బ్రాండ్ పెంచుకోవడానికి యత్నిస్తున్నారు అని సొంత పార్టీలోని కొందరు వ్యతిరేక వర్గీయులు ముద్రవేసే యత్నం చేస్తారు. అదే సమయానికి ఆయన కొద్దిరోజులు సైలెంట్‌గా ఉంటే.. పార్టీ నాయకత్వంపై అలిగారు, విముఖతతో ఉన్నారు అంటూ ప్రత్యర్థులు ప్రచారం మొదలుపెడతారు. ఈ రెండింటి మధ్య హరీష్ రావు సమన్వయం పాటిస్తూ, తన పని తాను



చేసుకుపోతుండటం ఆయన పరిణతికి నిదర్శనంహరీష్ రావు అంతర్గత వ్యూహాలు ఎప్పుడూ అంత సులభంగా బోధపడవు. ఒకవేళ హరీష్ రావు ఆలోచన ధోరణిలో చిన్నపాటి మార్పు వచ్చినా లేదా ఆయన వేరే రాజకీయ ఆలోచనల్లో ఉన్నారనే అనుమానం బీఆర్ఎస్ హైకమాండ్‌కు వస్తే.. అది కేవలం ఆ పార్టీలోనే కాక మొత్తం తెలంగాణ రాజకీయ యవనికపైనే ఒక భారీ పొలిటికల్ పెను భూకంపం సృష్టిస్తుందనడంలో సందేహం లేదు. గులాబీ దళంలో అత్యంత కేడర్ బేస్, మాస్ అప్పీల్ ఉన్న నేత కావడంతో.. ఆయన ప్రతి కదలికపై ప్రగతి భవన్ నుంచి ఫామ్‌హౌస్ వరకు, గజ్వేల్ నుంచి సిద్ధిపేట వరకు నిరంతరం నిఘా మరియు చర్చ నడుస్తూనే ఉంటాయి. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రైతుల్లో వ్యక్తమవుతున్న అసంతృప్తిని, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను ఆయుధంగా మలుచుకోవడంలో హరీష్ రావు సక్సెస్ అవుతున్నారు. పార్టీ పదవుల హోదా కంటే, ప్రజల్లో తనకున్న అసలైన గ్రౌండ్ పవర్ ఏంటో నిరూపించుకోవడానికే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారు. సిద్ధిపేట పాదయాత్ర ద్వారా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికే కాదు, సొంత పార్టీలోని తన వ్యతిరేకులకు కూడా స్పష్టమైన సంకేతాలు పంపారని భావించవచ్చు. మాస్ లీడర్‌షిప్‌కు ప్రత్యామ్నాయం లేదని ఆయన క్షేత్రస్థాయి ఫలితాల ద్వారా చాటిచెబుతున్నారు.వూహాగానాలు, రాజకీయ విమర్శలను ఏమాత్రం పట్టించుకోకుండా హరీష్ రావు తన సొంత శైలిలోనే రైతు పోరాట బాట పట్టారు. రాబోయే రోజుల్లో ఈ పాదయాత్రలను ఇతర నియోజకవర్గాలకు విస్తరిస్తే, అది బీఆర్ఎస్ పార్టీకి ప్రధాన పునరుత్తేజంగా మారే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రజాదరణను పార్టీ నాయకత్వం ఎలా స్వీకరిస్తుంది, హరీష్‌ను ఏ రకంగా ముందుకు నడిపిస్తుంది అనేదానిపైనే బీఆర్ఎస్ భవిష్యత్ రాజకీయ వ్యూహాలు , తెలంగాణ రాజకీయ సమీకరణలు ఆధారపడి ఉన్నాయి.

# సొంత పార్టీపై విమర్శలు

**హైదరాబాద్ :** బీజేపీకి ఆయన బద్ధుడైన నాయకుడే. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలవడం అంటే ఆషామాషీ వ్యవహారం కానే కాదు. కానీ గెలిచి చూపించిన రాజకీయ మొనగాడు రాజాసింగ్. గోషామహల్ ఎమ్మెల్యేగా 2014 నుంచి వరుసగా బీజేపీ గుర్తుతో గెలిచి వస్తున్న రాజా సింగ్ ని పార్టీ 2023 ఎన్నికల తరువాత సస్పెండ్ చేసింది. ఆయన కొన్ని విషయాల్లో సొంత పార్టీ మీదనే విమర్శలు చస్తున్నారు అన్న కారణంతో పక్కన పెట్టారు. అయితే ఏదో నాటికి ఆయన బీజేపీ గూటికి చేరుతారు అన్న ప్రచారం ఒక వైపు ఉండగానే రాజా సింగ్ ఏ మాత్రం తగ్గడం లేదు. తన అభిప్రాయాలను ఆయన కుండబద్దలు కొడుతున్నారు. ఆయన బీజేపీకి నిర్మాణాత్మకమైన సూచనలు ఇస్తున్నట్లుగానే అవి ఉంటున్నా అదే సమయంలో ఘాటైన విమర్శలుగా కూడా కనిపిస్తున్నా యి బీజేపీ తెలంగాణాలో అధికారంలోకి వస్తుందా అని రాజా సింగ్ ప్రశ్నించారు. ఆ ఇద్దరు నేతలు కలిస్తే ఏమి జరుగుతుందని ఆయన కీలక ప్రశ్నను సంధించారు. ఆ ఇద్దరు నేతలు ఎవరో కాదు కేంద్ర మంత్రి బండి సంజయ్ అలాగే మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్. ఈ ఇద్దరు నాయకులను తెలంగాణా బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి అభయ్ సింగ్ పిలిపించి చేతులు కలిపారు. విభేదాలు మరచి కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. దీంతో బీజేపీ తెలంగాణాలో తన వ్యూహాత్మకమైన అడుగులతో ముందుకు సాగుతోంది అన్న సంకేతాన్ని ఇచ్చినట్లు అయింది. ఇపుడు దానిని రాజా సింగ్ తప్పు పడుతున్నారు. ఇద్దరు నేతలు చేతులు కలిపితే బీజేపీ అధికారంలోకి వస్తుందా అని ఆయన నిలదీస్తున్నారు బీజేపీలో ఎంతో మంది సీనియర్ నాయకులు అలాగే కార్యకర్తలు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. వారి సంగతి ఏమిటి అని కూడా ప్రశ్నించారు. అంటే పార్టీలో నాయకులందరినీ బీజేపీ ఇంకా కలుపుకొని పోవడం లేదన్న విమర్శ ఆయన మాటలలో కనిపిస్తోంది. అదే సమయంలో కార్యకర్తలకు ఉత్సాహం కలిగించేలా యాక్షన్ ప్లాన్ లేదని



కూడా ఆయన చెబుతున్నట్లుగా ఉంది. నిజానికి బీజేపీలో ఇద్దరు కీలక నేతలు షేక్ హ్యాండ్స్ ఇచ్చుకున్నారు. విభేదాలు తగ్గాయి. ఇది మంచి సంకేతాలను ఇస్తుందని కమలనాధులు ఒక వైపు పొంగుతున్నారు. దాని మీద రాజా సింగ్ తన ఘాటు విమర్శలతో నీళ్ళు జల్లేశరు అని అంటున్నారు. .కమలం పార్టీ తెలంగాణాలో కదనోత్సాహంతో ఉంది. మూడు కార్పోరేషన్ల మేయర్ పదవులు గెలుచుకోవాలని పట్టుదలగా ఉంది. అలా తన సత్తా చాటాలని చూస్తోంది. అయితే బీజేపీ ఉత్సాహానికి గాలి తీసేశారు రాజాసింగ్ అంటున్నారు. మూడు కార్పోరేషన్ల మేయర్లు గెలవడం కాదు ముందు ఒక్క కార్పోరేషన్ లో అయినా సగం సీట్లు గెలిచి చూపించండి చాలు అని సవాల్ చేసేలా మాట్లాడారు. అంటే బీజేపీకి ఒక్క కార్పొరేషన్ గెలిచే అవకాశాలు లేవని రాజా సింగ్ తన ముందస్తు అంచనాను ఇలా బయటపెట్టారా అని చర్చ సాగుతోంది. అంతే కాదు ఆయన బీజేపీ ప్రస్తుత అధ్యక్షుడు రామచంద్రరావు మీద మీద కూడా కామెంట్స్ చేశారు. ఆయన చేతులు కట్టేశారని మరి ఎలా పనిచేస్తారు అని ప్రశ్నించారు ఒక వ్యక్తి కోసమే అధినాయకత్వం ఆలోచించే విధానాలు వద్దు అని హితవు పలికారు. మొత్తానికి దూరంగా ఉంటూనే కమలానికి కఠినమైన తీరులోనే సలహాలు సూచనలతో పాటు దిశా నిర్దేశం చేశారు రాజాసింగ్. దీనిని బీజేపీ అధినాయకత్వం ఏ విధంగా చూస్తుంది అన్నదే ఇపుడు చర్చ మరి.

## తెలంగాణలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్న పొన్నం

**హైదరాబాద్ :** ఎల్‌నినో ప్రభావం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణంలో తలెత్తిన ఈ మార్పుల దృష్ట్యా ప్రజలకు, రైతులకు నీటి ఎద్దడి రాకుండా అధికారులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఐఓసీ కార్యాలయంలో ఎల్‌నినో ప్రభావం, తాగునీటి పరిస్థితులపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి సిద్ధిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లతో పాటు హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు హాజరయ్యారు.సమీక్ష సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో తాగునీటి కొరతతో పాటు పశువులకు గ్రాసం లభించక ఇబ్బందులు ఎదురయ్యే సూచనలు ఉన్నాయని అధికారులను హెచ్చరించారు. రాబోయే జూన్ నెల వరకు వర్షాలు పడే అవకాశం తక్కువగా ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని వెల్లడించారు. ఈ కరవు పరిస్థితులను తట్టుకోవాలంటే రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలు వేసేలా అధికారులు వారికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సూచించారు.మరోవైపు రాష్ట్రంలో రోజురోజుకూ పడిపోతున్న భూగర్భ జలమట్టాలను మళ్లీ పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందడుగు వేయాలని పొన్నం తెలిపారు. ‘వీబీజీ రాంజీ’ ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకుని ప్రతి ఊరిలో పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల తవ్వకాలు చేపట్టాలని, పడిన ప్రతి వర్షపు బొట్టునూ వృథా కాకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులు ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా, పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతూ నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

వరి సాగు తగ్గించి, ప్రత్యామ్నాయ పంటలు వేయాలని రైతులకు సూచన

ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది తెలంగాణలో వర్షపాతం గణనీయంగా తగ్గడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వర్షపాతం, భూగర్భ జలాల లభ్యత, అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను నిరంతరం విశ్లేషిస్తూ, పంటల సరళిలో మార్పుల కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తోంది.

# హైదరాబాద్‌లో మరో ఫ్లైఓవర్

## రూ.345 కోట్లతో 6 లేన్లు.. మరింత వేగంగా ఎయిర్‌పోర్టుకు ప్రయాణం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు జీహెచ్ఎంసీ మరో ఫ్లైఓవర్ నిర్మించేందుకు రెడీ అయింది. రూ.345 కోట్లతో మైలార్‌దేవ్‌పల్లి నుంచి కాటేదాన్, శంషాబాద్ రోడ్ వరకు 6 లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే పాతబస్తీ, ఎల్‌బీ నగర్, కంచన్‌బాగ్, హయత్‌నగర్ ప్రాంతాల నుంచి ఎయిర్‌పోర్టుకు మరింత వేగంగా ప్రయాణం సాగనుంది. ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రయాణ సమయం, ఇంధన వ్యయం కూడా ఆదా కానుంది. ఈ ప్రాజెక్టు భూసేకరణ ప్రక్రియను జీహెచ్ఎంసీ వేగవంతం చేస్తోంది. హైదరాబాద్‌లో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) మరో కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. పాతబస్తీ నుంచి శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించే లక్ష్యంతో కీలక ప్రాంతంలో ఫ్లైఓవర్ నిర్మించేందుకు సిద్ధమైంది. మైలార్‌దేవ్‌పల్లి నుంచి కాటేదాన్, శంషాబాద్ రోడ్ వరకు ఆరు లేన్ల గ్రేడ్ సెపరేటర్ ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. సుమారు రూ.345 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ఫ్లైఓవర్‌కు పరిపాలనా అనుమతులు వచ్చిన వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభించి పనులు చేపట్టేందుకు జీహెచ్ఎంసీ అధికారులు సిద్ధంగా ఉన్నారు. అధికారిక ఆమోదం కోసం ఎదురుచూస్తూనే ప్రాజెక్టు ఆలస్యం కాకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు కూడా వేగంగా కొనసాగుతున్నాయి. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయితే మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్, శంషాబాద్ రోడ్ ప్రాంతాల్లో నిత్యం ట్రాఫిక్ రద్దీతో నరకం



అనుభవించే వాహనదారులకు భారీ ఉపశమనం లభించనుంది. ముఖ్యంగా పాతబస్తీ, కంచన్‌బాగ్, ఎల్‌బీనగర్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం వంటి ప్రాంతాల నుంచి ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్ జామ్‌లలో చిక్కుకోకుండా వేగంగా గమ్యస్థానానికి చేరుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఓవైసీ ఫ్లైఓవర్, చాంద్రాయణగుట్ట ఫ్లైఓవర్ దాటిన తర్వాత మైలార్‌దేవ్‌పల్లి జంక్షన్ వద్ద భారీ ట్రాఫిక్ కారణంగా ఆ మార్గంలో ఎయిర్‌పోర్టుకు వేళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే ఈ సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు ప్రయాణ సమయం, ఇంధన వ్యయం కూడా గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు అమలులో భాగంగా అవసరమైన భూసేకరణ ప్రక్రియపై కూడా జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి పెట్టింది. భూమి యజమానులకు ట్రాన్స్‌ఫర్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) ఇవ్వడం లేదా అవసరమైతే నష్టపరిహారం చెల్లించడం ద్వారా భూసేకరణను వేగవంతం చేయాలని అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నగర దక్షిణ భాగంలో ట్రాఫిక్ నిర్వహణ మరింత మెరుగుపడి.. ఎయిర్‌పోర్టు కనెక్టివిటీకి కొత్త ఊపు రానుంది.

# ఎడ్యుకేషన్ హబ్‌గా హైదరాబాద్


**హైదరాబాద్ :** తెలంగాణలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి (ట్రైసిటీస్) జిల్లాలు దేశంలోనే ఉన్నత విద్యకు ప్రధాన కేంద్రాలుగా సరికొత్త చరిత్ర సృష్టిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం, అత్యధిక సంఖ్యలో కాలేజీలు కలిగిన జిల్లాల జాబితాలో ఈ మూడు జిల్లాలు జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిచాయి. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, ఆధునిక సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్ కోర్సులు, వేగంగా విస్తరిస్తున్న ఐటీ రంగంతో పాటు మహిళల భాగస్వామ్యం ఊహించని స్థాయిలో పెరగడం తెలంగాణ విద్యా రంగానికి కొత్త ఊపిరి పోసింది. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలు దేశంలోనే ఉన్నత విద్యకు ప్రధాన కేంద్రాలుగా మరింత బలపడుతున్నాయి. కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ తాజా నివేదికలో ఈ మూడు జిల్లాలు దేశంలో అత్యధిక కాలేజీలు ఉన్న జిల్లాల జాబితాలో అగ్రస్థానాల్లో నిలిచాయి. విస్తృతంగా పెరిగిన విద్యాసంస్థలు, ఆధునిక కోర్సులు, మెరుగైన మౌలిక వసతులు, ఐటీ రంగం విస్తరణ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందుతున్న విద్యా విధానాలు ట్రైసిటీస్‌ను దేశంలోనే ప్రముఖ విద్యా కేంద్రంగా నిలబెట్టాయని నివేదిక స్పష్టం చేసింది. హైదరాబాద్ జిల్లాలో 480కు పైగా, రంగారెడ్డి జిల్లాలో 390కు పైగా, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 310కు పైగా ఉన్నత విద్యాసంస్థలు ఉన్నాయి. సంప్రదాయ డిగ్రీ కళాశాలలతో పాటు వైద్య, న్యాయ, ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, సైన్స్ వంటి విభిన్న రంగాల్లో విద్యను అందించే సంస్థలు అధిక సంఖ్యలో ఉండటం వల్ల దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది విద్యార్థులు ఇక్కడ చదువుకోవడానికి వస్తున్నారు. జాతీయ సగటుతో పోలిస్తే ప్రతి లక్ష జనాభాకు లభిస్తున్న కాలేజీల సంఖ్య కూడా ఈ జిల్లాల్లో ఎక్కువగా ఉండటం మరో ప్రత్యేకతగా నివేదిక పేర్కొంది. గత కొన్నేళ్లుగా హైదరాబాద్ ఐటీ, ఔషధ, స్టార్టప్ రంగాలకు కేంద్రంగా ఎదగడం ఉన్నత విద్యపై కూడా ప్రత్యక్ష ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో ఏఐ, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక కోర్సులకు భారీగా డిమాండ్ పెరిగింది. నివేదిక ప్రకారం ఈ రెండు జిల్లాల్లో 45 శాతానికి పైగా విద్యార్థులు (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్)




కోర్సుల్లోనే చేరుతున్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులు ప్రవేశపెట్టడం వల్ల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతున్నాయి. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ, ట్రిపుల్ ఐటీ, కేంద్రీయ విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలల్లో సీట్ల భర్తీ రేటు గతంతో పోలిస్తే మెరుగుపడిందని సర్వే తెలిపింది. క్యాంపస్ ప్లేస్‌మెంట్లు పెరగడం, పరిశ్రమలతో విద్యాసంస్థల భాగస్వామ్యం బలపడటం, ఇంటర్న్‌షిప్ అవకాశాలు అధికంగా లభించడం వల్ల విద్యార్థులు ఈ ప్రాంతంలోని కాలేజీల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని పేర్కొంది. మహిళల ఉన్నత విద్యలో పాల్గొనడంలో కూడా ట్రైసిటీస్ విశేష పురోగతి సాధించాయి. ఒకప్పుడు ఆర్ట్స్, కామర్స్ కోర్సులకే పరిమితమైన మహిళలు ఇప్పుడు ఇంజినీరింగ్, టెక్నాలజీ, పరిశోధన, సైన్స్ రంగాల్లో కూడా పెద్ద సంఖ్యలో చేరుతున్నారు. హైదరాబాద్ జిల్లాలో ఉన్నత విద్యలో అమ్మాయిల నమోదు అబ్బాయిల కంటే ఎక్కువగా నమోదైంది. పీజీ, పీహెచ్‌డీ వంటి ఉన్నత స్థాయి పరిశోధన కోర్సుల్లో మహిళల నమోదు జాతీయ సగటును మించి ఉండటం మహిళా సాధికారతకు నిదర్శనంగా నివేదిక పేర్కొంది. ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ సదుపాయాలు, భద్రతా ప్రమాణాల మెరుగుదల కూడా ఇందుకు కారణాలుగా గుర్తించింది. మౌలిక వసతుల పరంగా కూడా హైదరాబాద్ ట్రైసిటీస్ దేశంలోని ఇతర విద్యా కేంద్రాలకు పోటీ ఇస్తున్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లోని 90 శాతానికి పైగా కాలేజీల్లో వైఫై, స్మార్ట్ క్లాస్‌రూమ్స్, డిజిటల్ లైబ్రరీలు, ఆధునిక ప్రయోగశాలలు అందుబాటులో ఉన్నాయని సర్వే తెలిపింది. జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా ప్రయోగాత్మక బోధనకు ప్రాధాన్యం పెరగడంతో ల్యాబ్‌ల ఆధునీకరణ కూడా వేగంగా జరుగుతోందని పేర్కొంది. కౌన్సెలింగ్ కేంద్రాలు, పరిశోధన ఇంక్యుబేషన్ సెంటర్లు, క్రీడా వసతుల కల్పనలో కూడా ఈ జిల్లాలు ముందంజలో ఉన్నాయని వెల్లడించింది. అయితే విద్యార్థుల సంఖ్య వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో కొన్ని ప్రభుత్వ కళాశాలల్లో హాస్టల్ సదుపాయాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని నివేదిక సూచించింది. అధ్యాపకుల ఖాళీల భర్తీ, పరిశ్రమలతో మరింత అనుసంధానం, పరిశోధనకు ప్రాధాన్యం పెంచడం వంటి చర్యలు చేపడితే హైదరాబాద్ ట్రైసిటీస్ దేశానికే కాదు, అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రముఖ నాలెడ్జ్ హబ్‌గా ఎదిగే అవకాశాలు ఉన్నాయని కేంద్ర విద్యాశాఖ నివేదిక అభిప్రాయపడింది.

# ఖాళీగా కనిపిస్తున్న జలాశయాలు

**హైదరాబాద్ :** ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు పూర్తయ్యాయి. కానీ, ప్రధాన నదులపై ఉన్న జలాశయాలకు ఇప్పటివరకు నీటి ప్రవాహం రాలేదు. శ్రీశైలం జలాశయానికి కేవలం 5.9 టీఎంసీల నీరు మాత్రమే చేరింది, అది కూడా స్థానిక వర్షాల వల్ల. సాధారణంగా జూన్‌లో నీటి ప్రవాహం తక్కువగా ఉన్నప్పటికీ, జులైలో కనీసం 200 టీఎంసీల వరద వచ్చే అవకాశం ఉంటుంది. కానీ ఈసారి పరిస్థితులు మారాయి. గత 25 సంవత్సరాలలో, ఖరీఫ్‌లో జూన్ మరియు జులైలో శ్రీశైలానికి 10 టీఎంసీల కంటే తక్కువ నీటి ప్రవాహం వచ్చిన సంవత్సరాలు 6 ఉన్నాయి. ఈ ఏడాది కూడా అలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి, ఇది రైతులకు తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. కర్ణాటకలోని ఆల్మట్టిలో ప్రస్తుతం 47 వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది, కానీ ఆల్మట్టికి నిండటానికి ఇంకా 28 టీఎంసీల నీరు అవసరం. నారాయణపూర్‌కు 12 టీఎంసీల నీరు కావాలి. జులైలో ఆల్మట్టిలో పూర్తి స్థాయి నీటి నిల్వ జరగకూడదు. అయితే, ఎల్‌నినో ప్రభావం వల్ల వచ్చిన నీటిని నిల్వ చేస్తున్నారు, దీనిని



హైడ్రో ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి కోసం మరియు కాలువల కింద సాగుకు ఉపయోగిస్తున్నారు. ఈ నెలలో జూరాలకు నీటిని విడుదల చేయడం కష్టమవుతుంది, ఎందుకంటే ప్రవాహం పెరగకపోతే, నాగార్జునసాగర్ మరియు శ్రీశైలం జలాశయాలపై ప్రభావం ఉంటుంది. గోదావరి నదిలో కూడా పరిస్థితి అంతే. ప్రాణహిత నదిలో కూడా ఈ ఏడాది తక్కువ వరద ఉంది. మేడిగడ్డ వద్ద 16,500 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది, ఇది మంగళవారం 16,620 క్యూసెక్కులుగా ఉంది. రాష్ట్రానికి గోదావరి నదిపై ఎగువన ఉన్న శ్రీరామసాగర్‌కు 2,199 క్యూసెక్కుల నీరు వస్తోంది. కానీ దిగువన ఎల్లంపల్లిలోకి కేవలం 963 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో అసాధారణ వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో, వ్యవసాయ శాఖ అత్యవసర ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రణాళికను అమలు చేయడానికి సిద్ధమవుతోంది. జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది జిల్లాలవారీగా సాగుకు అనువైన పంటల గురించి సమాచారాన్ని అందించనుంది.

### నిలిచిపోయిన ఊరు-వాడ

**హైదరాబాద్ :** వంద కోట్లతో సోషల్ సర్వీస్ చేస్తాం? గ్రామాలను తీర్చిదిద్దుతాం? ప్రజాసమస్యలను పాలకుల దగ్గరకు చేరుస్తామంటూ భారీ ఎలివేషన్లు ఇచ్చిన సంస్థ.. షట్‌డౌన్ చేస్తున్నట్టు సంచలన ప్రకటన చేసింది. అసలింతకి ఏం జరిగింది?? ఎన్టీఆర్ చెప్పినా ప్రజాసేవ ఆపేదేలేదన్న నిర్వాహకులు ఎందుకు వెనక్కి తగ్గారు?? కావాలనే ఆగిపోయారా?? ఎవరైనా ఆపేశారా?? అనేది సంచలనంగా మారింది.. సోషల్ మీడియా సెన్సేషన్.. రా ఎన్టీఆర్ సంస్థ బుధవారం సడెన్‌గా యూటర్న్ తీసుకుంది. తమ సేవలను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ఎక్స్‌లో ప్రకటించడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. అయితే ఇది ఎన్టీఆర్ అభిమానుల ఒత్తిడితో జరిగిందా?? లేక ఎన్టీఆర్ ఆఫీస్ నుంచి డైరెక్ట్ మెసేజ్ ఏమైనా వెళ్లిందా?? లేకపోతే మరెవరి ప్రమేయమైనా ఉందా?? అన్న చర్చ సోషల్ మీడియాలో రచ్చ లేపుతోంది. రా ఎన్టీఆర్ సంస్థను నిలిపివేస్తున్నామని చెప్పడంతో పాటు? ఇందులో విషయం సాధించిన వారందరికి అభినందనలని ఫినిషింగ్ టచ్ ఇవ్వడం సరికొత్త చర్చకు తెరలేపింది. ఊరు?వాడ పేరుతో సుమారుగా 100 కోట్ల సేవా యజ్ఞం చేపడుతున్నట్టు రా ఎన్టీఆర్ సంస్థ ఆర్గనైజర్ సాయి రూప్ ఓ సంచలనమే సృష్టించారు. ఫ్యాన్స్ వద్దన్నా? తమ హీరో ప్రతిష్ట దెబ్బతింటుందని పలువురు కంప్లైంట్ చేసినా? రా ఎన్టీఆర్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని ఎన్టీఆర్ ఆఫీస్ నుంచి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చినా ఏమాత్రం తగ్గకుండా ఈనెల 18న తిరుపతిలో మీటింగ్ పెట్టి తమ అజెండా ఏంటో వివరించారు సంస్థ ఆర్గనైజర్ సాయిరూప్. అభిమాని అంటే నలుగురికి ఉపయోగపడాలి అనే ఎన్టీఆర్ మాటను దృష్టిలో పెట్టుకొనే సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఎవరు అడ్డొచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా సేవ చేస్తామని రా ఎన్టీఆర్ సంస్థకు భారీ ఎలివేషన్లిచ్చారు. కట్ చేస్తే? క్లోజ్ బటన్ నొక్కి ఇప్పుడందరిని షాక్‌కు గురిచేశారు. అయితే? ఎందుకు వెనక్కి తగ్గారో, సంస్థను ఎందుకు మూసివేస్తున్నారో అన్న విషయాలపై రా ఎన్టీఆర్ నిర్వాహకులు ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. కానీ 100 కోట్లు నిధులు ఎక్కడి నుంచి వస్తాయి అన్న ప్రశ్నలకు సాయి రూప్ దగ్గర స్పష్టమైన సమాధానం లేకపోవడం, ఫలితంగా పెద్దఎత్తున విమర్శలు రావడమూ ఓ కారణంగా చర్చించుకుంటున్నారు. మరోవైపు ఎన్టీఆర్ అభిమానుల సంఘం కన్వీనర్ సైతం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే ఆఫ్టర్ ప్రెస్‌మీట్ రా ఎన్టీఆర్ సంస్థపై విమర్శలు మరింత పెరిగాయి. దీంతోనే రా ఎన్టీఆర్ సంస్థ సేవలను నిలిపివేసిందన్న ప్రచారమూ జరుగుతోంది. మరోవైపు ఊరు-వాడ కార్యక్రమాన్ని క్యాన్సిల్ చేయాలని ముగ్గురు బలమైన వ్యక్తులు పోరాడుతున్నారు అంటూ తనదైన శైలిలో కామెంట్లు చేశారు సాయిరూప్. అయితే? ఇప్పుడు వారి మాటలు నిజమయ్యాయా.. నిజంగానే ఈ కార్యక్రమాన్ని నిలిపివేయడానికి కొన్ని శక్తులు పోరాడాయా?? అందుకే విజయం సాధించిన వారికి అభినందనలు అంటూ రా ఎన్టీఆర్ ఇలాంటి పోస్ట్ పెట్టిందా?? అంటూ పలు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా? ఇప్పుడు సోషల్ మీడియాలో వినిపిస్తున్న ఈ ప్రశ్నలన్నింటికి సమాధానం కావాలంటే రా ఎన్టీఆర్ ఆర్గనైజర్ సాయిరూప్ మళ్లీ మాట్లాడాల్సిందే.

### ఫస్ట్...లాస్ట్... తెలంగాణనే

**హైదరాబాద్ :** కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ 2.0 నివేదికలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మిశ్రమ ఫలితాలను సాధించింది. ఓవరాల్ నేషనల్ ర్యాంకింగ్స్‌లో తెలంగాణ గణనీయమైన పురోగతిని సాధించి, గతంలో ఉన్న స్థానం నుంచి ఏకంగా 18వ స్థానానికి చేరింది. మొత్తం 1000 పాయింట్లకు గాను 599.7 స్కోరు సాధించి ప్రచేష్ట-3 బ్యాండ్‌లో నిలిచింది. స్కూళ్లకు విద్యార్థుల రాక , అడ్మిషన్ల ప్రక్రియలో సాధించిన ప్రగతి వల్లనే రాష్ట్రం ఓవరాల్ ర్యాంకింగ్‌లో పైకి ఎగబాకినట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. అయితే ర్యాంక్ మెరుగైనప్పటికీ అసలైన చదువుల నాణ్యతలో మాత్రం తెలంగాణ ఘోరంగా విఫలమైంది. విద్యార్థుల సామర్థ్యం, అధ్యయన ఫలితాలు.. అంటే లెర్నింగ్ ఔట్ కమ్ విభాగంలో రాష్ట్రం అత్యంత పేలవ ప్రదర్శన కనబరిచింది. ఈ విభాగానికి కేటాయించిన 240 మార్కులకు గాను తెలంగాణ కేవలం 69 మార్కులు (28.8%) మాత్రమే సాధించి, జాతీయ స్థాయిలో 26వ స్థానంలో నిలిచింది. తరగతి గదిలో బోధన, విద్యార్థుల్లో కనీస అక్షరాస్యత మరియు సంఖ్యా శాస్త్ర సామర్థ్యాలు ఇంకా తీవ్ర ఆందోళనకరంగానే ఉన్నాయని ఈ అంకెలు తేటతెల్లం చేస్తున్నాయి. మరోవైపు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత కూడా విద్యాశాఖను వేధిస్తోంది. ఇన్ఫ్రాస్ట్రక్చర్ విభాగంలో కేటాయించిన 190 మార్కులకు 91.9 మార్కులు సాధించి రాష్ట్రం 20వ స్థానంలో నిలిచింది. పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికీ తాగునీరు, సరైన శౌచాలయాలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కేవలం ఓవరాల్ ర్యాంకింగ్‌పై మాత్రమే దృష్టి పెట్టకుండా, నాణ్యమైన విద్యనందించడంతో పాటు టీచర్ల శిక్షణ, మౌలిక వసతుల కల్పనపై విద్యాశాఖ తక్షణమే ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

### యూత్ కాంగ్రెస్ ఆందోళన

### ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

**రామడుగు :** నీట్ పేపర్ లీక్ ఘటనను నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షుడు అనుపురం పరుశురాం గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రామడుగు మండల కేంద్రంలో ప్రధాన మంత్రి మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అనుపురం పరుశురాం గౌడ్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల కష్టాన్ని, వారి కలలను నీరుగార్చే విధంగా జరిగిన ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని విమర్శిస్తూ నీట్ పేపర్ లీక్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను వెంటనే శిక్షించాలని కోరారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం డైరెక్టర్ మామిడి దిలీప్ కుమార్ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మల్యాల అక్షయ్ కుమార్ మిల్కీ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ రంగు శ్రీనివాస్ బీమా ఈశ్వర్ అనుపూరం సంజీవ్ భువన్ కుమార్ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### కేటీఆర్ జన్మదిన వేడుకలు

### రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

**పెద్దపల్లి :** రాష్ట్ర సాధనలో, రాష్ట్ర భవిష్యత్తును టెక్నికల్, పారిశ్రామిక రంగాలలో అగ్రగామిగా నిలపడంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుం ట్ల తారక రామారావు చేసిన కృషి చిరస్మరణీయమ ని టీఎస్టీఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చిరుమిల్ల రాకేష్ కుమార్ కొనియాడారు. కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం ముందస్తు వేడుకలను గులాబీ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా డాక్టర్ చిరుమిల్ల రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల ను పరామర్శించి, వారికి స్వయంగా పండ్లు,బ్రెడ్లను పంపిణీ చేశారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో పరిపూర్ణమైన జీవితాన్ని గడపాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాకేష్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 24న హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద నీట్ వ్యతిరేక ఉద్యమంలో విద్యార్థులపై జరిగిన లాఠీచా ర్జికి నిరసనగా తలపెట్టిన ధర్నా కార్యక్రమం లో పాల్గొనేందుకు పెద్దపల్లి నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, విద్యార్థి విభాగం, యువత పెద్దఎత్తున తరలి వెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఒకరోజు ముందే పెద్దపల్లిలో కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లో ఉండి రోడ్లపై ధర్నాలు చేయాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యమని, కేంద్రం లో నీట్ పేపర్ లీకేజీకి కారణ మైన బీజేపీ,ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుల వద్ద దిష్టిబొమ్మలు దహనం చేయడం,నిరసనలు తెలపడం విడ్డూరంగా ఉంద న్నారు. గ్రూప్-1 ఇంటర్వ్యూ లకు పిలిచిన 3,200 మందికి పైగా అభ్యర్థుల వివరాలు ఇప్పటివరకు వెల్లడించకపో వడం, అలాగే నీట్ పీజీ పరీక్షలో జీరో మార్కులు వచ్చిన వారికి కూడా వాలిడి టీ ఇస్తూ సీట్లు కేటాయించడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. ప్రభుత్వాల ప్రజా వ్యతి రేక విధానాలను ఎండగట్టేం దుకే ఈ నిరసన కార్యక్రమా లు చేపడుతున్నట్లు తెలిపా రు.

## బిజినెస్

# గోల్డ్ లోన్ రంగంలోకి గోద్రెజ్ క్యాపిటల్!



ఎన్‌బీఎఫ్‌సీ గోద్రెజ్ క్యాపిటల్ పసిడి రుణాల రంగంలోకి అడుగుపెట్టింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కనకదుర్గ ఫైనాన్స్ గోల్డ్ లోన్ వ్యాపారాన్ని రూ.117 కోట్లకు కొనుగోలు చేసింది. తన అనుబంధ సంస్థ గోద్రెజ్ ఫైనాన్స్ ద్వారా ఈ కొనుగోలు ప్రక్రియను పూర్తి చేసింది. 2031 నాటికి రూ.1 లక్ష కోట్ల అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ (ఏయూఎం)ను చేరుకోవాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే 10 లక్షలకు పైగా వినియోగదారులకు సేవలు అందించాలన్న దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగానే ఈ వ్యూహాత్మక కొనుగోలును చేపట్టినట్లు వెల్లడించింది. కనకదుర్గ ఫైనాన్స్ గోల్డ్ లోన్ విభాగానికి ప్రస్తుతం రూ.280 కోట్ల ఏయూఎం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో 54 శాఖలు, దాదాపు 12 వేల మంది వినియోగదారులు, సుమారు 250 మంది అనుభవం కలిగిన ఉద్యోగులు ఉన్నారు. ఈ కొనుగోలుతో గోల్డ్ లోన్ విభాగంలో కార్యకలాపాలను వేగంగా విస్తరించగలమని గోద్రెజ్ క్యాపిటల్ తెలిపింది.

**తొలి వ్యూహాత్మక కొనుగోలు**

"కనకదుర్గ ఫైనాన్స్ గోల్డ్ లోన్ వ్యాపార కొనుగోలు గోద్రెజ్ క్యాపిటల్ ప్రయాణంలో కీలక మైలురాయి. రాబోయే అయిదేళ్లలో రూ.1 లక్ష కోట్ల ఏయూఎంను లక్ష్యంగా పెట్టుకున్న మా ప్రణాళికలో ఇదే తొలి వ్యూహాత్మక కొనుగోలు" అని గోద్రెజ్ క్యాపిటల్ ఎండీ, సీఈవో మనీష్ షా తెలిపారు. ప్రస్తుతం గోద్రెజ్ క్యాపిటల్ ప్రధానంగా ఎంఎస్ఎంఈ రుణాలు, గృహ రుణాల వ్యాపారంలో ఉంది. గత నెలలో గోద్రెజ్ క్యాపిటల్ వెల్త్ మేనేజ్‌మెంట్ సేవలను ప్రారంభించింది.

## ఇన్ఫోసిస్ కొత్త సీఈఓగా ఆశిష్ కుమార్ దాస్
### 2027 ఏప్రిల్ 1 నుంచి బాధ్యతలు




ఇన్ఫోసిస్ కాబోయే సీఈఓ (డిజిగ్నేట్)గా ఆశిష్ కుమార్ దాస్ ఎంపికయ్యారు. ప్రస్తుత సీఈఓ సలీల్ పరేఖ్ రెండో విడత పదవీ కాలం ముగిసిన తర్వాత, అంటే వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఆశిష్ కుమార్ కొత్త బాస్‌గా బాధ్యతలు చేపడతారు. ఐదేళ్ల పాటు (2032, మార్చి 31 వరకు) ఆయన ఈ పోస్టులో కొనసాగుతారని కంపెనీ పేర్కొంది. దీనికి వాటాదారుల ఆమోదం పొందాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఇన్ఫీ గ్లోబల్ బిజినెస్ పోర్టుఫోలియో హెడ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న దాస్‌కు.. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా కంపెనీలో వివిధ హోదాల్లో పని చేసిన అనుభవం ఉంది. కాగా, ఇన్ఫోసిస్ కొత్త అధ్యాయానికి నాయకత్వం వహించే అవకాశం కోసం చాలా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని అశిష్ కుమార్ దాస్ వ్యాఖ్యానించారు.

# స్టాక్ మార్కెట్ పతనం..
## 363 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

భారత స్టాక్ మార్కెట్ గురువారం నష్టాల్లో ముగిసింది. స్టాక్ మార్కెట్‌కు నష్టాలు రావడం వరుసగా ఇది నాలుగవ రోజు. బీఎస్ఈ సెన్సెక్స్ 363 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ 126 పాయింట్లు నష్టపోయింది. ఉదయం బీఎస్ఈ సెన్సెక్స్ 76,515.10 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. తర్వాత 76,726.66 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. తర్వాత 76,151.98 పాయింట్ల కనిష్టాన్ని చేరింది. చివరకు 363.66 పాయింట్ల నష్టంతో 76,391.39 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 126.65ద పాయింట్లు నష్టపోయి 23,869.60 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 195.78 పాయింట్లు నష్టపోగా, బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 95.45 పాయింట్లు నష్టపోయింది. బీఎస్ఈలో టీసీఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్, ఇండిగో, ఎస్బీఐఎన్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్ షేర్లు 2.26 శాతం నష్టపోయాయి. డాలర్‌తో రూపాయి మారక విలువ 14 పైసలు తగ్గి, 96.50 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ ధర 97.95 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం ఔన్స్ ధర 4,088.87 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇరాన్, అమెరికా యుద్ధం, అంతర్జాతీయంగా




క్రూడాయిల్ ధరలు పెరగడం వంటివి మార్కెట్ పతనానికి కారణాలు. మరోవైపు ఫార్మా, ఐటీ, బ్యాంకింగ్ షేర్లు అమ్మకాల ఒత్తిడి కారణంగా మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. గురువారం నాటికి బీఎస్ఈలో నమోదైన కంపెనీల మొత్తం విలువ రూ.477 లక్షల కోట్లుగా ఉంది. ఈ రోజు మార్కెట్ విలువ రూ.3 లక్షల కోట్లు క్షీణించింది.

# ఇన్ఫోసిస్‌లో కొలువుల జాతర
## 20,000 ఉద్యోగాల భర్తీ.. అక్టోబర్ నుంచి వేతనాల పెంపు

ఐటీలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు ప్రముఖ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలో 20,000 ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. ఇన్ఫోసిస్ సీఈవో సలిల్ పరేఖ్ గురువారం సంస్థకు సంబంధించిన భవిష్యత్ ప్రణాళికల గురించి వివరించారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం.. ఇన్ఫోసిస్‌లో పని చేస్తున్న సిబ్బందికి వేతనాల పెంపు ప్రక్రియ వచ్చే అక్టోబర్ నుంచి ప్రారంభం కానుంది. వివిధ విభాగాల వారీగా వేతనాల పెంపు ఉంటుంది. వచ్చే ఏడాది జనవరి వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. అయితే, ఎంత శాతం వేతనాల పెంపు ఉంటుంది అనే వివరాల్ని సలిల్ పరేఖ్ వెల్లడించలేదు. కానీ, సీనియర్ ఉద్యోగులకు మాత్రం అధిక స్థాయిలో వేతనాల పెంపు ఉంటుందని చెప్పారు. మొత్తం మూడు దశల్లో ఈ వేతనాల పెంపు ఉంటుంది. ఇక, ఈ ఆర్థిక సంవత్సరంలోనే




సంస్థలో భారీగా ఉద్యోగుల్ని నియమించుకోనున్నట్లు చెప్పారు. 20,000 మంది ఫ్రెషర్స్‌ను రిక్రూట్ చేసుకుంటామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఇప్పటికే 4,000 మంది ఫ్రెషర్లను నియమించుకున్నామని చెప్పారు. ఇన్ఫోసిస్‌లో గత జూన్ 30 నాటికి 3,28,062 మంది సిబ్బంది పని చేస్తున్నారు. గత మార్చిలో ఈ సంఖ్య 3,28,594 మంది సిబ్బంది ఉన్నారు. అంటే, స్వల్పంగా ఉద్యోగుల సంఖ్య తగ్గింది. ఇన్ఫోసిస్ వ్యాపారంలో ఏఐ కూడా కీలక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం సంస్థకు ఏఐ ద్వారా అందే ఆదాయం 8.2 శాతంగా ఉంది. అంతకుముందు ఇది 5.5 శాతంగా ఉండేది. సంస్థ బాధ్యతల నిర్వహణకు సంబంధించి కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఈ మేరకు అశిష్ కుమార్ దాస్‌ను బోర్డు మెంబర్లు నూతన సీఈవోగా ఎంపిక చేశారు. ప్రస్తుతం ఉన్న సలిల్ పరేఖ్ స్థానంలో ఆయన బాధ్యతలు తీసుకుంటారు. సలీల్ పదవీ కాలం వచ్చే ఏడాది ఏప్రిల్‌తో ముగియనుంది. ఆయన తర్వాత అశిష్ కుమార్ బాధ్యతలు స్వీకరిస్తారు.

# వైభవ్ రికార్డు హాఫ్ సెంచరీ..
## ఎట్టకేలకు టీమిండియాకు తొలి విజయం..!






టీ20ల్లో వరసగా ఆరు ఓటములతో అవమానపడ్డ భారత జట్టు గెలుపు బాట పట్టింది. అనుకున్నట్టే జింబాబ్వే పర్యటనను భారీ విజయంతో ఆరంభించి సిరీస్‌లో ముందంజ వేసింది. 126 పరుగుల స్వల్ప ఛేదనలో వైభవ్ సూర్యవంశీ(50) మెరుపు ఇన్నింగ్స్‌తో అంతర్జాతీయంగా మొదటి అర్ధ శతకం నమోదు చేయగా.. ఇషాన్ కిషన్(35) దంచేశాడు. 11 ఓవర్లకే స్కోర్ వంద దాటేయగా.. తిలక్ వర్మతో కలిసి కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్(28 నాటౌట్) లాంఛనం ముగించాడు. ఏడు వికెట్లతో గెలుపొందిన భారత్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లగా.. కెప్టెన్‌గా అయ్యర్ తొలి విజయాన్ని రుచి చూశాడు.

స్వదేశంలో ఇటీవలే బంగ్లాదేశ్‌పై టెస్టు సిరీస్ విజయం, టీ20లో గెలుపుతో జోరు మీదున్న జింబాబ్వేకు గట్టి షాకిచ్చింది భారత్. తొలుత బౌలర్ల ప్రదర్శనతో 125కే కట్టడి చేసిన టీమిండియా.. స్వల్ప లక్ష్యాన్ని 13.2 ఓవర్లలోనే ఉఫ్‌మనిపించింది. ఇంగ్లండ్ గడ్డపై విఫలమైన ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(50) పిడుగల్లే రెచ్చిపోగా చూస్తుండగానే చిన్నపాటి లక్ష్యం మంచుముక్క కంటే వేగంగా కరిగిపోయింది. ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే రెండు సిక్సర్లు, ఫోర్ బాదిన సూర్యవంశీ ఐపీఎల్ తరహా విధ్వంసాన్ని కళ్లకు కట్టాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ(1) త్వరగా ఔటయ్యాక.. సూర్యవంశీ మరింత రెచ్చిపోయాడు.

ముజరబనిని బాదేస్తూ.. 5వ ఓవర్లో రెండు ఫోర్లు, సిక్సర్ కొట్టి అర్ధ శతకానికి చేరువయ్యాడు. ఇషాన్ కిషన్(35) సైతం మూడు ఫోర్లు సంధించగా 6 ఓవర్లకే స్కోర్ 68కి చేరింది. ఆ తర్వాతి ఓవర్లోనే డబుల్స్‌తో 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకున్న వైభవ్.. వెంటనే ఔటయ్యాడు. అనంతరం.. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(28 నాటౌట్) జతగా కిషన్ చెలరేగాడు. వీరిద్దరు ధనాధన్ ఆడి 11 ఓవర్లకే స్కోర్ వంద దాటించారు. ఇషాన్ ఔటైనా.. వైస్ కెప్టెన్ తిలక్ వర్మ(6 నాటౌట్) సాయంతో అయ్యర్ లాంఛనం ముగించాడు. 7 వికెట్లతో గెలుపొందిన భారత్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆధిక్యంలోకి వెళ్లింది.

**32కే నాలుగు వికెట్లు**

టాస్ ఓడిన ఆతిథ్య జట్టుకు ఆదిలోనే షాకిచ్చాడు మయాంక్ యాదవ్(2-18). దాదాపు రెండేళ్ల తర్వాత టీ20ల్లో పునరాగమనం చేసిన మయాంక్ మొదటి ఓవర్లోనే డేంజర్ బ్రియాన్ బెన్నెట్(0)ను సున్నాకే ఔట్ చేశాడు.. అదే ఊపులో మోర్స్‌ను డగౌట్ చేర్చాడు. మరో ఎండ్‌లో ప్రిన్స్ యాదవ్(2-19), సికిందర్ రజా(4)ను శివం దూబే ఔట్ చేయగా 32కే నాలుగు వికెట్లు కోల్పోయింది జింబాబ్వే. వంద లోపే చాపచుట్టేసిలా కనిపించిన రజా బృందాన్ని వెస్లీ మధీవెరె(39), రియాన్ బురి(26)లు ఆదుకున్నారు. దూబేను టార్గెట్ చేసి వీరు బౌండరీలతో స్కోర్ బోర్డును ఉరికించారు. ఆఖర్లో మరుమణి(27 నాటౌట్) ధాటిగా ఆడడంతో ఆతిథ్య జట్టు స్కోర్ వంద దాటింది. ఈ ముగ్గురు రాణించడంతో నిర్ణీత ఓవర్లలో జింబాబ్వే 7 వికెట్ల నష్టానికి 125 రన్స్ కొట్టింది.

**వైభవ్ ఆడితే రికార్డులు గల్లంతే.. అత్యంత పిన్నవయస్కుడిగా మరో ఘనత..!**

జూనియర్ స్థాయిలో, ఐపీఎల్‌లో ప్రకంపనలు రేపిన వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్‌లోనూ రికార్డు సృష్టించాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో విఫలమైన ఈ కుర్రాడు.. జింబాబ్వే పర్యటనలో తన మార్క్ విధ్వంసంతో మెరుపు అర్ధ శతకం సాధించాడు. హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో వీరవిహారం చేసిన ఈ చిచ్చరపిడుగు 18 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. తద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో మొట్టమొదటి హాఫ్ సెంచరీ నమోదు చేశాడు 15 ఏళ్ల వైభవ్. అంతేకాదు అంతర్జాతీయ టీ20ల్లో యాభై కొట్టిన అత్యంత చిన్న వయస్కుడిగా రికార్డు నెలకొల్పాడీ క్రికెట్ సంచలనం. ఐపీఎల్‌లో వేగవంతమైన శతకంతో చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ ఈసారి అంతర్జాతీయ క్రికెట్‌లో తన ముద్ర వేశాడు. అండర్-19 వరల్డ్‌కప్ ఫైనల్లో సెంచరీతో టీమిండియాను గెలిపించిన ఈ కుర్రాడు.. ఇప్పుడు అదే వేదికపై మరో రికార్డు పట్టేశాడు. గురువారం హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో జింబాబ్వే బౌలర్ల భరతం పట్టిన వైభవ్ .. కేవలం 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకున్నాడు. దాంతో, అంతర్జాతీయ టీ20ల్లో మొదటి ఫిఫ్టీ నమోదు చేయడమే కాకుండా.. ఈ ఫీట్ సాధించిన చిన్న వయస్కుడిగా మరో ఘనత సొంతం చేసుకున్నాడు.

## స్పోర్ట్స్

# యాషెస్ షెడ్యూల్ విడుదల.. ఏకకాలంలో అబ్బాయిలు, అమ్మాయిల మ్యాచ్‌లు!




టెస్టు క్రికెట్‌లోని గొప్ప పోరాటాల్లో ఒకటిగా పేరొందిన యాషెస్ సిరీస్(సాంప్రదాయ వాయవీఅవం) షెడ్యూల్ వచ్చేసింది. వచ్చే ఏడాది ఇంగ్లండ్ వేదికగా జరుగనున్న సిరీస్ తేదీలను గురువారం ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈజబీ) వెల్లడించింది. ఈసారి ఏకకాలంలో ఆస్ట్రేలియా పురుషుల, మహిళల జట్లు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్నాయి. తొలుత పురుషుల యాషెస్ జూన్ 18 నుంచి ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా మొదలవ్వనుంది. ఆపై జూన్ 24న మహిళల ఏకైక యాషెస్ టెస్టు హెడింగ్లే మైదానంలో జరుగనుంది. గత యాషెస్ సిరీస్‌లో ఆస్ట్రేలియా గడ్డపై చావుదెబ్బ తిన్న ఇంగ్లండ్ ప్రతీకారానికి సిద్ధమవుతోంది. అప్పటి ఓటమికి బదులు తీర్చుకునేందుకు వచ్చే ఏడాది జూన్‌లో సిరీస్ నిర్వహణకు సిద్ధమవుతోంది ఇంగ్లండ్ వేల్స్ బోర్డు. గురువారం యాషెస్ ఐదు మ్యాచ్‌ల సిరీస్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈసారి ఏకకాలంలో ఆసీస్ పురుషుల, మహిళల జట్లు ఇంగ్లండ్‌లో పర్యటించేలా సిరీస్‌ను ప్లాన్ చేసింది ఈసీబీ.

**డబ్ల్యూటీసీ ఫైనల్ అనంతరం**

ఓవల్‌లో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 ఫైనల్ (జూన్ 9-13) ముగియగానే యాషెస్ సిరీస్ షురూ కానుంది. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా పురుషుల జట్ల మధ్య జూన్ 18న ట్రెండ్ బ్రిడ్జ్‌లో తొలి టెస్టు మొదలవ్వనుంది. మహిళల యాషెస్ ఏకైక టెస్టు జూన్ 24న లీడ్స్‌లోని హెడింగ్లే స్టేడియంలో జరుగనుంది. అనంతరం మూడు టీ20లు, మూడు వన్డేల సిరీస్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌తో ఆసీస్ మహిళల జట్టు తలపడనుంది.

పురుషుల యాషెస్ షెడ్యూల్

1. మొదటి టెస్టు -- జూన్ 18 -22 ట్రెంట్ బ్రిడ్జ్(నాటింగమ్)
2. రెండో టెస్టు జూన్ 30- జూలై 4, లార్డ్స్ (లండన్)
3. మూడో టెస్టు జూలై 8 -12, ఎడ్జ్‌బాస్టన్(బర్మింగ్‌హమ్)
4. నాలుగో టెస్టు జూలై 21-25, రోస్ బౌల్(సౌతాంప్టన్)
5. ఐదో టెస్టు జూలై 29- ఆగస్టు 2, ది ఓవల్ (లండన్)

# రణ్‌వీర్ సింగ్ ‘ప్రళయ్’లో దక్షిణాది బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్

## కొత్త జోడీపై పెరిగిన ఆసక్తి



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం ‘ప్రళయ్’పై ఇప్పటికే సినీ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. యాక్షన్, ఎమోషన్స్ కలగలిపిన కథతో రూపొందుతున్న ఈ సినిమా గురించి వస్తున్న తాజా వార్త ఇప్పుడు మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా దక్షిణాది నటి కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికైనట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కళ్యాణి ప్రియదర్శన్ ఇప్పటికే తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో పలు విజయవంతమైన చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు సంపాదించారు. సహజమైన నటన, అందంతో యువతలో ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఏర్పరచుకున్న ఆమెకు ఇప్పుడు బాలీవుడ్‌లో భారీ అవకాశం దక్కబోతుందనే వార్త చర్చనీయాంశంగా మారింది. రణ్‌వీర్ సింగ్ వంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం రావడం ఆమె కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. రణ్‌వీర్ సింగ్ తన ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్నారు. అలాంటి హీరోతో కళ్యాణి జోడీ కట్టడం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో తెలుసుకోవాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా దక్షిణాది ప్రేక్షకుల్లో కూడా ఈ కాంబినేషన్‌పై చర్చ మొదలైంది. ‘ప్రళయ్’ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. యాక్షన్ సీక్వెన్సులతో పాటు భావోద్వేగాలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే కథగా రూపొందుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో సినిమాను రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కళ్యాణి ప్రియదర్శన్ ఎంపికపై అధికారిక ప్రకటన రాకపోయినా, త్వరలోనే చిత్రబృందం పూర్తి తారాగణాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. తదుపరి షూటింగ్ షెడ్యూల్ కూడా త్వరలో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి రణ్‌వీర్ సింగ్ -- కళ్యాణి ప్రియదర్శన్ కాంబినేషన్ నిజమైతే, ఇది దక్షిణాది -- బాలీవుడ్ కలయికలో మరో ఆసక్తికర జోడీగా నిలిచే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కొత్త జంట వెండితెరపై ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలంటే అధికారిక ప్రకటనతో పాటు సినిమా విడుదల వరకు వేచి చూడాల్సిందే.


# జబర్ధస్త్ బ్యూటీకి బిగ్ బాస్ ఆఫర్.. ఆమె స్పందన ఏంటి?




జబర్దస్త్ కామెడీ షో ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి సత్యశ్రీ ప్రస్తుతం సినిమాల్లో వరుస అవకాశాలతో బిజీగా ఉన్నారు. టెలివిజన్‌కు దూరంగా ఉంటూ వెండితెరపై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న ఆమె, తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం, కెరీర్ ఎంపికలు, అలాగే బిగ్‌బాస్ ఆఫర్‌ను ఎందుకు తిరస్కరించారనే విషయంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జబర్దస్త్ తర్వాత సినిమాల్లో మంచి అవకాశాలు రావడంతో టెలివిజన్‌లో తక్కువగా కనిపిస్తున్నానని సత్యశ్రీ తెలిపారు. కెరీర్ ప్రారంభంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని స్వీకరించినప్పటికీ, ఇప్పుడు మాత్రం పాత్రల ఎంపికలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నానని చెప్పారు. ఇప్పుడు నేను ఉన్న దశలో నా ఇమేజ్, రెప్యుటేషన్‌ను దృష్టిలో పెట్టుకుని పాత్రలు ఎంచుకుంటున్నాను. గ్లామర్ ఉన్నంతవరకు మంచి అవకాశాలను సెలెక్టివ్‌గా చేయాలనుకుంటున్నాను అని ఆమె పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన ‘అనగనగా ఒక రాజు’ చిత్రంలో నటించిన సత్యశ్రీ, హీరో నవీన్ పొలిశెట్టి గురించి కూడా ఆసక్తికర విషయాలు వెల్లడించారు. సెట్స్‌లో నవీన్ ఎప్పుడూ పనిపైనే దృష్టి పెట్టే వ్యక్తి అని, ప్రతి క్షణం సినిమా గురించే ఆలోచిస్తుంటారని చెప్పారు. నవీన్ గారితో మాట్లాడింది చాలా తక్కువ. కానీ ఆయన పని చేసే విధానాన్ని దగ్గరగా చూసే అవకాశం వచ్చింది. ‘జాతిరత్నాలు’ సమయంలోనే మరో సినిమాలో కలిసి పని చేద్దామని ఆయన చెప్పారు. ఆ మాటను నిలబెట్టుకుని ‘అనగనగా ఒక రాజు’లో అవకాశం ఇవ్వడం నాకు చాలా ఆనందంగా అనిపించింది” అని సత్యశ్రీ తెలిపారు. ఇటీవల బిగ్‌బాస్ తెలుగు సీజన్-10 కోసం సత్యశ్రీకి ఆఫర్ వచ్చిందనే వార్తలపై కూడా ఆమె స్పందించారు. ఆ వార్తల్లో నిజం ఉందని, కానీ కుటుంబ పరిస్థితుల కారణంగా ఆ అవకాశాన్ని వదులుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు. నాకు బిగ్‌బాస్ నుంచి ఆఫర్ వచ్చింది. కానీ నేను మా కుటుంబ బాధ్యతలను చూసుకుంటున్నాను. అమ్మానాన్నలను అంతకాలం వదిలి వెళ్లడం నాకు సాధ్యం కాదు. వారికి తోడుగా ఉండాల్సిన బాధ్యత నాదే. అందుకే ఆ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించాను అని ఆమె చెప్పారు. ప్రతి ఒక్కరికీ కుటుంబం ఉంటుందని, కానీ చాలామందికి వారి బాధ్యతలు పంచుకునే వారు ఉంటారని, తన పరిస్థితి మాత్రం భిన్నమని సత్యశ్రీ వివరించారు. అందుకే కెరీర్ కంటే కుటుంబానికే ప్రాధాన్యం ఇచ్చానని స్పష్టం చేశారు.




# క్రేజీ టాక్.. నందమూరి హీరోను లైన్‌లో పెట్టిన పరశురాం!



సోలో, గీత గోవిందం, సర్కారు వారి పాట ఫ్యామిలీ ఆడియెన్స్‌లో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నాడు టాలీవుడ్ డైరెక్టర్ పరశురాం. ఈ క్రేజీ డైరెక్టర్ 2024లో వచ్చిన ది ఫ్యామిలీ స్టార్ సినిమా తర్వాత కొత్త ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ఇప్పుడు పరశురాం కొత్త సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ సారి నందమూరి హీరోతో సినిమా చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడన్న న్యూస్ ఒకటి తెరపైకి వచ్చింది. ఇంతకీ ఎవరా హీరో అనే కదా మీ డౌటు.. పటాస్ హీరో నందమూరి కల్యాణ్ రామ్. తాజా టాక్ ప్రకారం పరశురాం ఇప్పటికే కల్యాణ్ రామ్‌కు ఓ ఐడియాను చెప్పాడట. కల్యాణ్ రామ్‌కు పరశురాం చెప్పిన బేసిక్ ఐడియా నచ్చిందట. ఈ క్రమంలో పరశురాం పూర్తి స్థాయిలో స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నాడని ఇన్‌సైడ్ టాక్. ప్రస్తుతం కల్యాణ్ రామ్ అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న మల్టీ స్టారర్‌తో బిజీగా ఉన్నాడు. వెంకటేశ్, కల్యాణ్ రామ్ లీడ్ రోల్స్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. అన్నీ అనుకున్నట్టుగా కుదిరతే ఈ మూవీ పూర్తయిన తర్వాత కల్యాణ్ రామ్, పరశురాం సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశమున్నట్టు సమాచారం. క్లాస్, మాస్ టచ్‌తో మంచి సందేశాన్ని జోడిస్తూ.. ఎంటర్‌టైన్ చేసే ప్రయత్నం చేయడంలో ఎప్పుడూ ముందుంటాడు పరశురాం. మరి ఈ సారి కల్యాణ్ రామ్‌తో ఎలాంటి సబ్జెక్టును రెడీ చేశాడనేది ఆసక్తి నెలకొంది. దీనిపై రాబోయే రోజుల్లో కొత్త అప్‌డేట్ వస్తుందేమో చూడాలి.

# ‘టాక్సిక్’పై నిర్మాత ఆసక్తికర వ్యాఖ్యలు.. ఇది పెద్దల కోసం రూపొందించిన ప్రత్యేక చిత్రం

కేజీఎఫ్ సిరీస్‌తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రాక్ స్టార్ యశ్ నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం ‘టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్’ ఇప్పటికే భారీ అంచనాలను సొంతం చేసుకుంది. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవల విడుదలైన టీజర్, ప్రోమో వీడియోలు, పాటల్లో కనిపించిన బోల్డ్ కంటెంట్ సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాత కె. వెంకట నారాయణ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టాక్సిక్ సాధారణ కమర్షియల్ సినిమా కాదని, తాము ఇప్పటివరకు నిర్మించిన చిత్రాల కంటే పూర్తిగా భిన్నమైన కథాంశంతో రూపొందించామని ఆయన తెలిపారు. ప్రేక్షకులు థియేటర్లలో ఈ సినిమాను చూసిన తర్వాత తప్పకుండా కొత్త అనుభూతిని పొందుతారని, సినిమా ముగిసిన తర్వాత చిత్ర బృందాన్ని అభినందిస్తారనే పూర్తి నమ్మకం తనకు ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, ‘టాక్సిక్’ ఒక కల్పిత కథ ఆధారంగా రూపొందిన సినిమా అని, ముఖ్యంగా పెద్దల కోసం రూపొందించిన ప్రత్యేక కథనమని ఆయన స్పష్టం చేశారు. సినిమా టైటిల్‌కు తగ్గట్టుగానే ఇందులో భావోద్వేగాలు, యాక్షన్, రొమాన్స్ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఉంటాయని సంకేతాలు ఇచ్చారు. ఇదిలా ఉంటే, ఇటీవల విడుదలైన ‘మనసాగదే’ పాటకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. యశ్, తారా సుతారియా మధ్య సాగే ఈ రొమాంటిక్ ట్రాక్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. ముఖ్యంగా పాటలోని విజువల్స్, సంగీతం, ఇద్దరి కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ పాటపై హీరోయిన్ తారా సుతారియా కూడా స్పందించారు. పాటలోని కొన్ని సన్నివేశాలను ఎంతో అందంగా చిత్రీకరించారని, చిత్రబృందం విజువల్‌గా అద్భుతమైన అనుభూతిని అందించిందని ఆమె సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు. దీంతో ఈ పాటకు మరింత క్రేజ్ ఏర్పడింది. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషీ, తారా సుతారియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967